



# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 53 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 9 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 53 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 9 SUNDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## బ్రతికుండగానే స్మారకం నిర్మించుకున్న రామోజీరావు సాహసం



న్యూఢిల్లీ :మరణం.. ఇది ప్రతి ఒక్కరిని భయపెడుతుంది. ఆందోళనకు గురిచేస్తుంది జీవితం మీద ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరు మరణాన్ని గౌరవించాలని రామోజీరావు గొప్ప సందేశాన్ని ఇచ్చారు.జీవించి ఉండగానే సొంతగా స్మారకాన్ని నిర్మించుకున్న ఏకైక వ్యక్తి రామోజీరావు ప్రతి ఒక్కరికి తనదైన సందేశాన్ని ఇచ్చి వెళ్లారు.సహజంగా మనమంతా జీవితాన్ని ప్రేమించినంతగా మరణాన్ని ప్రేమించలేము. చావు పుట్టుక రెండే నిజం.. మధ్యలోదంతా నాటకం అని నమ్మిన వ్యక్తి రామోజీరావు. అందుకే ఆయనకు చావంటే భయం లేదు. ఎప్పటికైనా తాను చనిపోతాను అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చెబుతూ ఆయన చేసిన ఒక పని అందరినీ ఆలోచించేలా చేస్తుంది..జీవించి ఉండగానే సొంతంగా తన స్మారకాన్ని నిర్మించుకున్నారు రామోజీరావు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఆయన తన కోసం నిర్మించుకున్న స్మారకం ఆయనకు మరణంపై ఉన్న గౌరవాన్ని స్పష్టం చేస్తుంది. బ్రతికుండగానే నిర్మించుకున్న ఏకైక వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. ప్రతి మనిషికి మరణం కూడా ఒక వరమని చెప్పిన మహనీయుడు రామోజీరావు.నాకు చావంటే భయం లేదు అని చెప్పిన ఆయన స్మారకాన్ని బ్రతికుండగానే నిర్మించుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసే అంశం. అయితే ప్రస్తుతం రామోజీరావు తన స్మారకాన్ని తానే నిర్మించుకున్నారు అన్న వార్తలతో ఆయన అభిమానులకు ఆయన పైన గౌరవం మరింత పెరిగింది.రామోజీ ఫిలిం సిటీకి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించడం కోసం అశేష జనవాహిని బారులు తీరారు. రామోజీ ఫిలిం సిటీ లో తెలుగు రాష్ట్రాలను ఠీవిగా ప్రపంచ వేదికపై రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా నిలబెట్టిన మహానుభావుడు స్మారకం ఉంటుందని, రామోజీ వారసత్వం కొనసాగుతుందని, రామోజీరావు చేసిన సేవలను భారతదేశం ఎప్పటికీ గుర్తుంచు కుంటుందని చాలామంది చెబుతున్నారు.ఇదిలా ఉంటే రామోజీరావు మరణం పట్ల ప్రముఖులు తన సంతాపాన్ని తెలియజేస్తున్నారు. ఇప్పటికే మోడీ ట్వీట్ చేయగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సంతాపాన్ని తెలియజేశారు. రామోజీరావు మరణంతో మీడియా, వినోద రంగం ఓ లెజెండ్‌ను కోల్పోయిందన్నారు. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్‌వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి మార్గదర్శకులుగా నిలిచిన సృజనాత్మక వ్యాపారవేత్త ఆయన. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. పద్మవిభూషణ్ సత్కారం అందుకున్నారన్నారు. మీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి అని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు.

## రామోజి ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమే ఆలోచించేవారు: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : రామోజీ రావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రామోజీ రావు కుటుంబానికి ప్రధాని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు. "రామోజీరావు మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు. పాత్రికేయ, సినీ రంగంపై చెరగని ముద్రవేశారు. మీడియాలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పారు. ఆయన ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమే ఆలోచించేవారు" అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు అమలు - బిగ్ అప్డేట్..!




అమరావతి :ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరుతోంది. ఈ నెల 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఇప్పుడు కొత్త ప్రభుత్వానికి సవాల్ గా మారుతున్నాయి.సూపర్ సిక్స్ తో పాటుగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముందుగా రాష్ట్ర ఆర్దిక పరిస్థితి పైన కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు పైన ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది.తెలంగాణ, కర్ణాటక తరహాలోనే ఏపీలోనూ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని టీడీపీ హామీ ఇచ్చింది. పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒకటిగా ఉంది. ఇప్పుడు ప్రభుత్వం కొలువు తీరుతోంది. ఇచ్చిన హామీల్లో వెంటనే అమలు చేసే అవకాశం ఉన్న వాటి పైన ఆరా తీస్తున్నారు. అందులో భాగంగా కర్ణాటక, తెలంగాణలో ఈ పథకం అమలు ద్వారా ప్రభుత్వ ఖజానా పైన పడుతున్న భారం, లాభ - నష్టాల పైన ఫోకస్ చేసారు. ఏపీలో ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం అయింది. ఇక..రోజు వారీ బస్సుల్లో మహిళల ప్రయాణ వివరాల పైన నివేదిక కోరారని సమాచారం.ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలంటే మరిన్ని బస్సులు అవసరమని అధికారులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న బస్సుల్లోనే ఈ పథకం అమలు పైన ఎదురయ్యే సమస్యల పైన నివేదికలో పొందు పరుస్తున్నట్లు సమా చారం. అదే విధంగా ఈ పథకం అమల్లో ఎదురవు తున్న సమస్యలు..వాటి పరిష్కార మార్గాల పైన నివేది కలో కోరనిట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఈ పథకం అమలుతో ఆటో డ్రైవర్లు నిరసనకు దిగారు. బస్సుల్లో సీట్ల కోసం గొడవలు జరిగాయి. ఇవన్నీ పరిగణలోకి తీసుకొని సమస్యలు లేకుండా అమలు పైన కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో ఉచిత బస్సు అమల్లో ప్రభుత్వం నుంచి రీయంబర్స్ మెంట్ ఎలా అందుతోందనేది ఆరా తీస్తున్నారు. ఈ పథకంలో ప్రయాణించే ఆధార్ కార్డ్ చూపించిన మహిళలకుజీరో టికెట్ ఇస్తున్నారు. ఏపీలోనూ ఇదే తరహాలో అమలు దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ పథకం అమలు పైన ఉన్నత స్థాయి సమీక్ష ఏర్పాటు చేసి పథకం అమలు ముహూర్తంపైన నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో..కొత్త ప్రభుత్వం ఈ పథకం అమలు దిశగా తీసుకొనే నిర్ణయాల పైన ఆసక్తి కనిపిస్తోంది.

## అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని రామోజీ నిరూపించారు



హైదరాబాద్: అక్షర యోధుడు రామోజీ రావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని జనసేన అధినత పవన్ కల్యాణ్ అన్నారు. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారని తెలిశాక కోలుకుంటారని భావించాననని.ఆయన ఇక లేరనే వార్త ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు చెప్పారు."రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనమే. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారు. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాదు... ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం రామోజీరావు దక్షతను తెలియజేసింది. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. పత్రికాధిపతిగానే కాకుండా సినీ నిర్మాతగా, స్టూడియో నిర్వాహకులుగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా విజయాలు సాధించారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను వేదికగా చేశారు. మీడియా మొఘల్‌గా రామోజీరావు అలుపెరుగని పోరాటం చేశారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు వెళ్లడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయత సాధించారు. అక్షర యోధుడు రామోజీ అస్తమయం తెలుగు ప్రజలందరినీ కలచి వేస్తోంది. ఆయన స్ఫూర్తిని నవతరం పాత్రికేయులు అందిపుచ్చుకోవాలి. ఆయన కుటుంబానికి నా తరఫున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.

## అధికారిక లాంఛనాలతో రామోజీ అంత్యక్రియలు: సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్: ఈనాడు అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు."రామోజీరావు మరణం చాలా బాధాకరం. పత్రికలు, ప్రసార మాధ్యమాల రంగంలో దేశానికే ఆయన ఆదర్శంగా నిలిచారు. పత్రికలు, ప్రసార సాధనాలు కూడా ప్రతిపక్ష పాత్ర పోషిస్తాయని నిరూపించారు. ప్రజా సమస్యలను లేవనెత్తి ప్రజలకు మేలు జరిగే విధంగా పోరాటం చేశారు. తెలుగు రాష్ట్రాలకే కాకుండా దేశానికే ఆయన మృతి తీరని లోటు" అని రేవంత్ అన్నారు.రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీడబ్ల్యూసీ సమావేశాల కోసం దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ద్వారా ఆదేశించారు.

## రామోజీరావు స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తాం: చంద్రబాబు



హైదరాబాద్: తెలుగు జాతికి గొప్ప స్ఫూర్తిని ఇచ్చిన వ్యక్తి రామోజీరావు అని తెదేపా అధినేత చంద్రబాబు కొనియాడారు. రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "రామోజీరావు మృతి చాలా బాధాకరం. ఒక యుగపురుషుడు చనిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. అనునిత్యం సమాజహితం కోసం, తెలుగుజాతి కోసం పనిచేశారు. ఒక పల్లెటూరులో సాధారణ కుటుంబంలో పుట్టి.. అసాధారణ వ్యక్తిగా ఎదిగారు. ఆయన వ్యక్తి కాదు .. ఒక వ్యవస్థ. మార్గదర్శితో ప్రారంభించి ఆ తర్వాత ఈనాడు, ఈటీవీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు స్థాపించారు. నిద్రలేస్తే ఈనాడు పత్రిక చదివితే తప్ప ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి ఉండదు. ఆ విధంగా ప్రజల్ని చైతన్యవంతుల్ని, విజ్ఞానవంతుల్ని చేసేందుకు అనునిత్యం సాధన చేశారు. 40 ఏళ్లుగా నాకు ఆయనతో పరిచయం ఉంది. నాతో ఒక్కటే చెప్పే వారు మీరు ఏం చెప్పినా .. నేను మాత్రం ధర్మం ప్రకారమే పనిచేస్తాను, విధి నిర్వహణలో ఎల్లప్పుడూ ప్రజాపక్షానే ఉంటానని స్పష్టంగా చెప్పేవారు. ఆయన చనిపోయే వరకు ఒకటే కోరిక.. అనునిత్యం పనిచేస్తూ.. పనిలో చనిపోతేనే ఆనందంగా ఉంటుందనేవారు. బ్రతికున్నంతవరకు ప్రతి నిమిషం ప్రజలకోసమే పనిచేస్తూ ఉండాలని చెప్పిన వ్యక్తి రామోజీరావుగారు.ఆయన నిర్మించిన వ్యవస్థలు ఈనాడు, ఈటీవీ శాశ్వతం. వీటితో పాటు చిత్రపరిశ్రమకు ఎనలేని సేవలందించారు. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో రామోజీ ఫిల్మ్‌సిటీ నిర్మించారు. నా వల్ల ఈ సిటీకి, రాష్ట్రానికి ఆదాయం రావాలని చెప్పేవారు. తెలుగు జాతి వెలుగు.. తెలుగుజాతి గుండెల్లో చిరస్థాయిగా ఉండే వ్యక్తి. అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధనిపిస్తోంది. ఎంతో విశ్వసనీయత కలగిన వ్యక్తి రామోజీరావు. నాకు క్లిష్టమైన సమస్యలు వచ్చినప్పుడు ఎంతో ధైర్యం చెప్పే వారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన ధర్మం పక్షానే ఉండి పనిచేశారు. ప్రజలకు కూడా ఆయనపై అచంచలమైన విశ్వాసం. అందుకు కారణం జీవితాంతం ఆయన సంపాదించిన విశ్వసనీయత. అలాంటి వ్యక్తిని పోగొట్టుకోవడం బాధేస్తోంది. ప్రతి ఒక్కరూ రామోజీరావును ఆరాధిస్తారు. ఆయన చెప్పిన విషయాలు ఎప్పుడూ నా చెవుల్లో రింగుమంటూనే ఉంటాయి. రామోజీరావుగారు ఇచ్చిన స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

## రాహుల్ గాంధీ.. యునానిమస్: వాయనాడా? రాయ్‌బరేలీనా?



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో ఏర్పాటైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ముగిసింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సమీక్షించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్‌కు అతి సమీపంలో నిలిచిపోయిన నేపథ్యంలో..అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించింది.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మల్లికార్జున ఖర్గే, మాజీ అధినేత్రి సోనియా గాంధీ, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, జైరామ్ రమేష్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రులు వీరప్ప మొయిలీ, భూపేష్ బఘేల్, అశోక్ గెహ్లాట్, సీనియర్ నేత రాజీవ్ శుక్లా.. పలువురు సీడబ్ల్యూసీ సభ్యులు ఇందులో పాల్గన్నారు.లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీని ఎంపిక చేసింది. ఆయన ఈ బాధ్యతలను స్వీకరించాల్సి ఉంటుందని నేతలు తీర్మానించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదన లను ఏకగ్రీవంగా ఆమోదించారు. మరో నాయ కుడి పేరు ఈ సమావేశంలో చర్చకు రాలేదు. ప్రతిపక్ష నేత బాధ్యతలను రాహుల్ గాంధీ సమ ర్థవంతంగా నిర్వర్తించగలుగుతారని సీడబ్ల్యూసీ స్పష్టం చేసింది.సమావేశం ముగిసిన అనంతరం పార్టీ నేతలు కేసీ వేణుగోపాల్, జైరామ్ రమేష్ విలేకరులతో మాట్లాడారు. 10 సంవత్సరాల కాలంలో రాహుల్ గాంధీ అవిశ్రాంతంగా మోదీ నియంతృత్వ ప్రభుత్వంపై పోరాడారని అన్నారు. భారత్ జోడో, భారత్ న్యాయ్ యాత్రలతో దేశాన్ని ఏకం చేశారని వ్యాఖ్యానిం చారు.రాహుల్ గాంధీ చేసిన పోరాటాల ఫలితంగా- ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియాకు 234 స్థానాలు లభించా యని అన్నారు. ఈ అయిదు సంవత్సరాలు కూడా మోదీ ప్రభుత్వంపై పోరాటం సాగిస్తామని, అటు పార్లమెంట్ లోపల, బయటా నియంతృత్వ వైఖరిని ఎండగడుతామని తేల్చి చెప్పారు.మోదీ ప్రమాణ స్వీకారానికి వివిధ దేశాలకు చెందిన అధ్యక్షులు, ప్రధానమంత్రులను ఆహ్వానించారని, తమకు ఇప్పటివరకూ పిలుపు అందలేదని జైరామ్ రమేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లాలా? వద్దా? అనేది తాము నిర్ణయం తీసుకుంటామని వివరిం చారు. రాయ్‌బరేలీ, వాయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన రాహు ల్ గాంధీ.. ఏ స్థానానికి రాజీనామా చేస్తారనేది త్వరలో వెల్లడిస్తామని అన్నారు.

## కొడాలి నాని మళ్లీ మొదలెట్టేసారు - హెచ్చరిక..!



అమరావతి :ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఎన్నికల ఫలితాల తరువాత రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది. ఎన్నికల ఫలితాల్లో వైసీపీ పరాజయం పాలైంది. టీడీపీ కూటమి ఘన విజయం సాధించింది.గత ఫలితాల తరువాత రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో టీడీపీ మద్దతు దారులు వైసీపీ శ్రేణుల పైన దాడులు చేస్తున్నారు. మాజీ సీఎం జగన్ సైతం వీటి పైన స్పందించారు. ఇదే సమయంలో మాజీ మంత్రి కొడాలి నాని దాడుల వేళ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఏపీలో వైసీపీ శ్రేణి పైన జరుగుతున్న మాజీ మంత్రి కొడాలి నాని కీలక వ్యాఖ్యలు చేశారు. టిడిపి మద్దతు దారులు కొడాలి నాని, వల్లభనేని వంశీ ఇంటి పైన దాడులకు పాల్పడ్డారు. ఇప్పటికే వైసిపి ఈ దాడుల పైన గవర్నర్, రాష్ట్రపతికి ఫిర్యాదు చేసింది. టిడిపి నేతలు ఉద్దేశపూర్వకంగానే వైసిపి నాయకులు కార్యకర్తలను టార్గెట్ చేసిందని కొడాలి నాని మండిపడ్డారు. టిడిపి, జనసేన పార్టీ మద్ద ధరలు తమపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు జరుగుతున్న పోలీసులు స్పందించడం లేదని కొడాలి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి క్యాడర్ పై జరుగుతున్న దాడుల గురించి హైకోర్టుకు వెళ్తామని చెప్పారు. దాడులు చేసిన వారితోపాటు చూస్తూ ఉన్న పోలీసుల పైన కేసులు వేస్తామన్నారు. రాబోయే రెండు రోజుల్లో కృష్ణా జిల్లాలో పర్యటిస్తామని ప్రకటించారు. గాయపడిన కార్యకర్తలకు ధైర్యం చెబుతామని, క్యాడర్ ను కాపాడుకుంటామని వెల్లడించారు. తమని ఇబ్బంది పెడుతున్న ప్రాంతాల్లో పర్యటిస్తామని.. శాంతి భద్రతల సమస్య వస్తే పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని కొడాలి నాని హెచ్చరించారు.

# బాపట్ల ను మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దటమే లక్ష్యం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 08 : బాపట్ల ను రాబోయే రోజుల్లో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ 12వ తేదీన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణం స్వీకార మహోత్సవం జరుపబోతున్నారన్నారు. ఆ కార్యక్రమానికి భారత దేశ ప్రధాని నరేంద్రమోది విచ్చేయుచున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బాపట్ల నియోజకవర్గంలో 20 సంవత్సర్సరాలు నుండి తెలుగుదేశం పార్టీ ఓడిపోతుందని, గెలుపు అనే దాహంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన, బిజెపి శ్రేణులు కలిసికట్టుగా కృషిచేసి 28 వేల ఓట్లు మెజారిటీ తో తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనను కలిసి అభినందనలు తెలిపేందుకు వచ్చే వారు పూలమాలలు, శాలువాలు కాకుండా పుస్తకాలు కానీ, మొక్కలు కానీ తీసుకురావాలని, వాటి వలన పర్యావరణం తో పాటుగా నలుగురికి సహాయం చేసిన వారము అవుతామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంతో శ్రమించి పార్టీ విజయంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. అదే విధంగా పార్టీ గెలుపుకై కృషి చేసిన కార్యకర్తలకు, క్లస్టర్ ఇంచార్జకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటు వేయడానికి ఎంతో దూరం నుండి వచ్చి తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. మంచినీటి పైప్ లైన్లు, టూరిజం, వీధి దీపాలను



మెరుగు పరుస్తామన్నారు. వారానికి ఒకసారి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులతో రివ్యు మీటింగ్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధి విషయంపై ప్రతి నిత్యం అడుగులు వేస్తామన్నారు. ఉద్యోగస్థులు ఎంతో స్వేచ్ఛగా ప్రజలకు జవాబుదారి తనంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్య పద్ధతులను మార్చే విధంగా కొందరు అధికారులు, నాయకులు పని చేస్తున్నారని, అటువంటి వాటిని ప్రక్షాలన చేస్తానన్నారు. బాపట్ల ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం మోడల్ నిజయోజకవర్గం గా తీర్చిదిద్దితామన్నారు.

**దేశానికి రామోజీ రావు అందించిన సేవలు వెలకట్టలేనివి**

రాజీ రావు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఒక స్ఫూర్తి ప్రధాత గా నిలిచారన్నారు. ఆయన మరణం ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనసు కరిచివేస్తుందాన్నారు. సామాన్య కుటుంభం లో జన్మించి ఒక భారీ సంస్థను ఏర్పాటు చేసిన వ్యక్తిగా ఏదిగారన్నారు. ఎందరికో విద్యా దాత, ఉద్యోగ ధాతగా నిలిచారన్నారు. పత్రికారంగంలో మకుటం లేని మహారాజుగా నిలిచారన్నారు. ఆయన చేసిన సేవలు కేవలం మన రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా గొప్ప పేరును సాధించారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు తన కుటుంబ సభ్యులు తన స్ఫూర్తిని కూడగట్టుకొని మరింత ముందుకు వెళ్లాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరపున రామోజీ రావుకు నివాళ్ళ అర్పించారు. కార్యక్రమంలో సలగల రాజశేకర్ బాబు, నామన వెంకట శివన్నారాయణ, తానికొండ దయాబాబు, గొల్లపల్లి శ్రీనివాసరావు, తులసి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అలీ అష్ఫాద్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 08 : ఈనెల జూన్ 13.14 తేదీలలో జమ్మూ (జంకా) జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణానికి చెందిన షేక్ షబ్బీర్ కుమారుడు ప్రముఖ యువ క్రీడాకారుడు షేక్ అలీ అహ్మద్ తను ఎంపికైనట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం అలీ అహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ యూత్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కోచర్ నంద వెంకటేశ్వర గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొంటున్నానని చెప్పారు. జాతీయస్థాయి లో జరిగే ఈ కబడ్డీ పోటీలలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అనేక జట్లు పాల్గొంటున్నాయని ఈ యువ క్రీడాకారుడు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో విజయం సాధించి అన్నమయ్య జిల్లా రాయచోటి పేరు నిలబెడతామన్నాడు.

# తెదేపా కార్యకర్తను పరామర్శించిన రమణ యాదవ్



రాయల జర్నలిజం ( శింగనమల ) జూన్ 08 : అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న శింగనమల మండలం బనిందపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వడ్డే పెద్దరాజు ను పరామర్శించిన జిల్లా టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్ మండల కేంద్రానికి చెందిన బండమీద పల్లి గ్రామానికి చెందిన వడ్డే పెద్దరాజు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శనివారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముచ్చుకోట శివయ్య, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు డిడిటి 50శాతం స్ప్రేయింగ్

రాయల్ జర్నలిజం,(చిన్నమండెం) జూన్ 8: జూన్ నెల మలేరియా వ్యతిరేకమాసోత్సవం భాగంగా ఈరోజు టి.సాకిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వండాడి కదిరివాండ్లపల్లి లో దోమల నివారణ కు డి డి టి స్ప్రేయింగ్ నిర్వహించడం జరిగింది జిల్లా మలేరియా అధికారి బి. వేణుగోపాల్ స్ప్రేయింగ్ మరియు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పరిశీలించి మలేరియా మాసోత్సవంహో ర్యాలీ మరియు అవగాహనా కార్యక్రమంహో పాలొగొన్నారు. జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ దోమల నివారణకొరకు మలేరియా పాజిటివ్ కేసులు అన్నమయ్య జిల్లా లో నమోధైన గ్రామాల్లో డి డి టి దానంరెడ్డిగారిపల్లి, బెస్తపల్లి, కదిరివాండ్లపల్లి, నాగిరెడ్డిపల్లి, మలాతీయన్. తూర్పుపల్లి హరిజవాడ జిల్లా లో పై ఆరు గ్రామంలో దోమల నివారణకు డి డి టి, మాలతియాన్ పిచికారీ చేస్తునమన్నారు, వైద్య సిబ్బంది అన్ని గ్రామాల్లో మలేరియా నివారణకు ప్రజలకు అవగాహనా కల్పిస్తున్నారు. ప్రజలుకుడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమతరులుహో అందరూ కచ్చితంగా వాడుకోవాలని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోమలేరియా కు ఉచితంగా చికిత్స, మందులు అందుబాటులో ఉన్నాయని, జ్వరాలు ప్రబ్లలకుండా సిబ్బంది అన్ని నివారణ చర్యలు చెప్పటాల్లాన్నారు. గ్రామాల్లో సబ్ యూనిట్ అధికారులు స్ప్రేయింగ్ చేసి కరపత్రాలు పంచారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రియాజ్, సబ్ యూనిట్ అధికారులు వై ప్రసాద్ యాదవ్, యన్ జయరామయ్య, సర్పంచ్ సి ముసిలిరెడ్డి, సెక్రటరీ



సునంద,వైద్య సిబంది ఎచ్ యస్ ఆదిలక్ష్మి, హారీషా, అమరావతి,ఆశాలు దివ్య, శైలజ పాలుగోన్నారు.

# తెదేపా విజయానికి బిసిల కృషి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 08 : బీసీలు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడంతో ఎన్డీఏ కూటమి ఊహించని ఘన విజయం సాధించిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కేంద్రం కోర్టు సమీపంలో న్యాయవాది అంగలకూదురు నటరాజన్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా కమిటీ బాపట్ల, వేమూరు, రేపల్లె, చీరాల, పర్చూరు, అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులకు, పార్లమెంటు అభ్యర్థికి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామస్థాయి వరకు తమ సంఘం పనిచేయడంతో జిల్లాలోని ప్రతి ఒక్కరు భారీ మెజార్టీ రావటానికి నిదర్శనం అన్నారు. నాలుగుసార్లు బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం అపజయం పాలైన ఈసారి సాధించటం నరేంద్ర వర్మ కృషికి బీసీల మద్దతు తోడైందన్నారు. బీసీల మద్దతుతో అధికారం చేజిక్కించుకున్న ఎన్డీఏ కూటమి బీసీ అభ్యర్థులకు ఎక్కువ శాతం మంత్రి పదవులు కేటాయించాలని కోరారు. జిల్లాలోని 50 శాతంగా మూడు టికెట్లు కేటాయించాలని తాము డిమాండ్ చేశామని, ఇచ్చిన రెండు స్థానాలైన రేపల్లె, చీరాల అభ్యర్థులు ఘన విజయానికి కృషి చేశామన్నారు. ఈ రానున్న ఐదు సంవత్సరాలలో బీసీల సమస్యల పరిష్కార రక్షణ చట్టాలు ఇచ్చిన హామీల నెరవేర్పుపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవుల్లో తమ సంఘ సభ్యులకు సముచిత స్థానం కల్పిస్తామన్న ఎమ్మెల్యే అభ్యర్థులు ఇచ్చిన మాట నిలుపుకుంటారనే విశ్వాసం తెలిపారు. ఈ సందర్భంగా తమ సంఘ పిలుపును బీసీలు పటిష్టంగా తీసుకుని ఏకతాటి మీద పనిచేయటం శుభ పరిణామం అని కొనియాడారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మను బీసీ సంక్షేమ సంఘం నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీసీలు అండగా ఉండి గెలిపించిన తీరు ఎప్పటికీ మర్చిపోలేని వర్మ సంతోషం వ్యక్తం చేశారు. బీసీల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

**రామోజీరావు కు ఘన నివాళి**

సమాజసశ్రేయస్సుపై ముందు చూపుతో కథనాలను రాసి ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిపించేలా సూచనలు చేయడం రామోజీరావుకు సరి ఎవరు రారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. ప్రతి వర్గాన్ని ప్రేమించే విధముగా సమస్య పరిష్కారం దిశగా సమాచారాన్ని తన ఈనాడులో పత్రికలో ఖచ్చితమైన భాషను ప్రచురిఃచారని ఆయన కొనియాడారు. క్రమశిక్షణ కలిగిన రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శమన్నారు. స్వచ్ఛభారత్ పై విశేషమైన కసరత్తు చేస్తూ ఇంకుడు గుంటలు, సేద్యపు గుంటలను తవ్వించి ఉప్పునీటి సాంద్రత తగ్గిలా పని చేయించిన సమర్థమైన వ్యూహకర్త రామోజీరావు అన్నారు. ఆయన లేని లోటు భావితర పత్రిక సామ్రాజ్యానికి పెద్ద వెలితిగా నిలుస్తుంది. ఆయన మృతిపై తాను, తన సంఘ నేతలు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎన్.ఎస్.పి రాజు, మారం రవికుమార్, జిల్లా న్యాయ సలహాదారుడు అగలకుదురు నటరాజన్, పట్టణ యువజన అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు మరణం సినిమా,పత్రిక రంగానికి తీరని లోటు



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 8:ఈనాడు గ్రూప్స్ అధినే విభూషణ్ కీర్తిశేషులు సిహెచ్ రామోజీరావు ఆకస్మిక మరణం సినిమా, పత్రిక రంగానికి తీరని లోటు అని అన్నమయ్య డిస్టిక్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ సెక్రటరీ అమీర్ ఒక ప్రకటనలో తెలిపారు.రామోజీరావు ఎన్నో అద్భుతమైన చిత్రాలు నిర్మించి ఔత్సాహిక నటీనటులకు అవకాశాలు కల్పించి, ఈటీవీ ద్వారా ఎంతో మంది కళాకారులను అందరికీ పరిచయం చేసిన ఘనత ఆయనకే తగ్గుతుంది అన్నారు. అలాగే ఈనాడు జర్నలిజం స్కూల్ ద్వారా పత్రికా రంగానికి ఎంతో మంది జర్నలిస్టులను ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని ఆయన చెప్పారు.రామోజీరావు మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు.

# రామోజీరావు ఘనంగా నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



రాయల్ జర్నలిజం ( శింగనమల ) జూన్ 08: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు కి సింగనమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుంచి ప్రజలకు విశేష సేవలు అందిస్తు ప్రజలకు సేవ చేశాడని వాటికి గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు రావడం జరిగిందని కొనియాడారు రామోజీరావు గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో లాయర్ ఈశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి గుత్తా ఆదినారాయణ గోరంట్ల మారుతి నాయుడు రాఘువరెడ్డి చితంబరి దొర సిదానంద నాయుడు గుర్రం లక్ష్మీనారాయణ మాసుల చంద్రమోహన్ కొయ్యగూర పెద్దన్న నాగ ముని బండమీద పల్లి కాయల రమణ యాదవ్ ముచ్చుకోట శివయ్య పుల్లయ్య రమేష్ బండి వెంకటనారాయణ రహంతుల్లా సత్తి శంకర్ సుదర్శన్ చెనరాయుడు నారాయణస్వామి దండు విజయ్ కుమార్ చిరంజీవి మదిరేపల్లి రమణ నారాయణస్వామి వెంకటేష్ నాగభూషణ రాజశేఖర్ సుధీర్ రాఘువ తదితరులు పాల్గొన్నారు.

# సముద్రాలను కాపాడాల్సిన బాధ్యత మన పై ఉంది

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 08 : సముద్రాలు మానవాళికి మహోపకారం చేస్తాయని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు తెలిపారు. 'ప్రపంచ సాగర దినోత్సవం' సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఎస్ ఎం జి బాలికల ఉన్నత పాఠశాల లోజరిగిన కార్యక్రమంలో విద్యార్థులు సముద్రాలను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. భూ వాతావరణ సమతుల్యతను పరిరక్షించడంలో అద్భుతమైన పాత్రను పోషిస్తాయన్నారు. బొగ్గు పులుసు వాయువును శోషించుకుని, ప్రాణవాయువును మనకు అందించి భూతాపాన్ని నియంత్రిస్తాయని తెలిపారు. ఇవి జీవ వైవిధ్యానికి పట్టుగొమ్మలని వివరించారు. ఎన్నో రకాల జీవులు, జంతువులకు ఆవాసాలుగా ఉన్నాయన్నారు. ఇవి భూగోళానికి ఊపిరితిత్తులుగా వ్యవహరిస్తాయన్నారు. కోట్లాది రూపాయల విలువైన వనరులను అవి మనకు అందిస్తాయని తెలిపారు.



మానవాళికి ఎంతగానో ఉపయోగపడే సముద్రాలను మనం కలుషితం చేస్తున్నామని, వాటిని ప్లాస్టిక్ వ్యర్థాలతో నింపేస్తున్నామని తెలిపారు. ఫలితంగా ఎన్నో జీవరాసులు అంతరిస్తున్నాయని వివరించారు. దీనివల్ల జీవ వైద్యం దెబ్బతింటుందని, సముద్రాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టి రమాదేవి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే మండిపల్లి



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 08 : మంగళగిరి నుంచి గెలుపొందిన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి %ఉ% మంగళగిరి శాసనసభ సభ్యులు నారా లోకేష్ ని శుక్రవారం రోజు మంగళగిరిలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనంతరం రాయచోటి లో శాసనసభ సభ్యులుగా మొదటిసారి ఎన్నికైన రాంప్రసాద్ రెడ్డి కి కూడా శభాష్ అంటూ సంతోషిస్తూ భుజంతట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండిపల్లి ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి అన్ని విధాల అభివృద్ధి చెందడానికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, మరియు లోకేష్ బాబు నీ సహాయ సహకారాలు అందించాలని,అలాగే భూ ఆక్రమణలు చేసి పేదల నుంచి లాక్కున్న భూములపై విచారణ జరిపించి తిరిగి ఆ భూములను పేదలకు చెందేలాగా చూడాలని, అంతేకాకుండా గతంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులపై బనాయించిన అక్రమ కేసులను కూడా తొలగించాలని కోరారు. దీనికి లోకేష్ బాబు బదిలిస్తూ రాయచోటి అన్ని విధాల ఆదుకోవడమే కాకుండా ఏ సహాయ సహకారాలు కావాలన్నా వెంటనే అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని రాబోయే కాలంలో మునుపెన్నడు లేనివిధంగా రాయచోటి అభివృద్ధి చేసి చూపిస్తామని భూములు విషయంలో కార్యకర్తల విషయంలో కూడా న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 08 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన బాపట్ల లో శనివారం చోటుచేసుకుంది. మూర్తి నగరం ఎస్టీ కాలనీకి చెందిన తిరువీధుల అంకమ్మరావు (45) అనే వ్యక్తి పొన్నూరు వైపు పవన్ కుమార్ అనే మరొక వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంలో ప్రయాణం చేస్తుండగా బాపట్ల - పొన్నూరు రహదారిలోని అప్పికట్ల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. పవన్ కుమార్ అతి వేగం గా అజాగర్త గా నడిపి చెట్టుకు గుద్దటం వలన వెనుక కూర్చొని వున్న అంకమ్మ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే అంకమ్మ రావు మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కృషి అభినందనీయం



ఏలూరు,జూన్ 8 (రాయల్ జర్నలిజం): ఏలూరు జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు జిల్లా కలెక్టర్ చేసిన కృషి అందరికీ స్ఫూర్తి దాయకం,అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తో పాటు పలువురు రిటర్నింగ్ అధికారులు అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసిన సందర్భంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కు అభినందన సత్కారం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు జాయింట్ కలెక్టర్ పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జెసి లావణ్య వేణి మాట్లాడుతు సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగడానికి చిత్తశుద్ధితో పని చేసి వృత్తి ధర్మాన్ని పారదర్శకంగా పాటిస్తూ, ఎవ్వర్ని నొప్పించకుండ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అభినందనీయులన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుంచే కాకుండా అంతకు ముందు ఓటర్ల జాబితా నవరణ కార్యక్రమాన్ని ఎంతో నమర్థంతంగా నిర్వహించారన్నారు.పోలింగ్ రోజున తమ ఓటు లేదనే మాటారాకుండా దోష రహిత ఓటర్ల జాబితా రూపొందించుకోవడం జరిగిందనీ ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు ఐటిడిఎ పిఓ యం.సూర్య తేజ,ఆర్డీవో లు ఎన్ ఏస్ కె ఖజవలి,వై.భవానీ శంకరీ,కె.అద్దయ్య , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె. భాస్కర్,యం.ముక్కంటి,జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి కలెక్టర్ పూల మొక్కలు అందజేసి అభినందనలు తెలిపారు .ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతు జిల్లాలో ఎన్నికల అధికారుల కృషి,వారు అందించిన సహకారం అద్వితీయమన్నారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన అందరికీ మరో మారు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. విజయవంతంగా ఎన్నికల పండుగను పూర్తి చేసుకోవడంలో సహకరించిన ఎన్నికల కమీషన్ అబ్జర్వర్లకు, జిల్లా రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఏ ఆర్ ఓ లు , ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలు, ఓపివోలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరల్, రూట్ అధికారులు, ఎన్ఎస్ఎస్, మాజీ సైనికులు, ఎన్ సిసి మరియు జిల్లా స్థాయి నుంచి గ్రామ వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడిఓలు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వాములైన మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.అదేవిధంగా స్ట్రాంగ్ రూం లు ఏర్పాటు, కౌంటింగ్ హాళ్ల ఏర్పాటుకు అన్నివిధాల సహకరించిన సి ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ కు ధన్యవాదాలు తెలిపారు.

## మహాభారత ఉత్సవాలు ప్రారంభం



రాయల్ జర్నలిజం (రామాపురం) జూన్ 8బీ;ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మద్దిరేవుల రమేష్ రెడ్డి మహాభారత ఉత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్నటువంటి మహాభారత యజ్ఞం మండలం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మహాభారత యజ్ఞాన్ని జరుపుతున్నామని తెలిపారు అనంతరం కౌరవ పాండవ శ్రీకృష్ణ ద్రౌపది నకుల సహదేవుల పోతురాజు విగ్రహాలను రామాపురం పురువీధుల్లో ఊరేగింపుగా జరిపారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాలు ప్రజలు మరియు మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పనిచేశాం




కొత్తపేట,జూన్ 8 (రాయల్ జర్నలిజం): గత 5 సంవత్సరాలలో కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపామని ప్రతీ ప్రభుత్వానికి యోగ్యతలు, లోపాలు ఉంటాయనిఏది ఏమైనా ప్రజాతీర్పే అంతిమమని చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.జీవితంలోనూ, రాజకీయాలలోనూ ఎన్నో ఎత్తు పల్లాలు చూసిన అనుభవం వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారిది అని, రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం అని పడి లేచిన కెరటంలా మరలా తిరిగివస్తామని రావులపాలెంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో చిర్ల ధీమా వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు ద్వారా సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయలు అందించామని, నూతన ప్రభుత్వం కూడా ప్రజలకు మంచి చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపాలని ఆకాంక్షిస్తున్నాం.నియోజకవర్గంలో వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని, డయాలిసిస్ రోగులకు అందుబాటులో ఉండాలని డయాలిసిస్ సెంటర్ భవనం నిర్మించి ప్రారంభించడం జరిగింది అని, అందులో యూనిట్ కూడా మంజూరై ఉందని సదరు డయాలిసిస్ సెంటర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలియచేశారు. కొంతమంది అధికారులు కొన్ని విషయాలు జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి వెళ్లకుండా చేయడం వలన ఈ ఓటమికి కారణం అయింది అని చిర్ల తెలియచేశారు.గెలుపుని ఆస్వాదించడం అందరూ చేస్తారని దానిని మేము స్వాగతిస్తున్నామని, కానీ ఏదైనా శృతి మించనంతవరకూ బాగుంటుంది అని ప్రజలు అవకాశం ఇచ్చింది అభివృద్ధి చేయడానికి కానీ, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు ధ్వంసం చేయడం సిగ్గుచేటు అని అటువంటివి కొనసాగకుండా చూడాలని అధికార పక్షాన్ని కోరారు.నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ నమ్ముకున్న కార్యకర్తలకు తోడుగా ఉంటామని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి తెలియచేశారు.

## వివిధ సంఘాలు రాజకీయ పార్టీల సమక్షంలో రామోజీరావుకు ఘన నివాళులు



భీమవరం ,జూన్ 8 (రాయల్ జర్నలిజం): ఈనాడు దినపత్రిక అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త చెరుకూరి రామోజీరావు సంతాప సభ శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన టిడిపి కార్యకర్తలు వివిధ సంఘాలు రాజకీయ పార్టీల సమక్షంలో ఘన నివాళులు అర్పిస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జగన్ అవినీతిని తన పత్రిక ద్వారా ఎండగట్టిన పాత్రికేయం రామోజీరావు సొంతం అని ఒక సామాన్య కుటుంబంలో రామోజీరావు జన్మించి ప్రపంచ గుర్తింపు పొంది తన పత్రిక ద్వారా అవినీతి లంచగొండితనాన్ని నిర్మూలనకు నిలువుటద్దంగా నిలిచారని రామోజీరావు లక్షలాదిమందికి జీవనోపాధి కల్పించి వారి యొక్క జీవితాలలో వెలుగులు నింపారని ప్రపంచంలోనే అతిపెద్ద రామోజీ ఫిలిం సిటీ యుగాంతం వరకు నిలిచిపోతుందని రామోజీరావు ఒక వ్యక్తి కాదని ఒక పత్రిక మహాప్రస్థానం అనే నివాళులు అర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జిల్లా బీసీ సంఘం నాయకులు గంటా త్రిమూర్తులు జనసేన రాష్ట్ర నాయకులు మల్లినీడి తిరుమలరావు బాబి బిజెపి అరసవల్లి సుబ్రహ్మణ్యం, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నందమూరి రాజేష్ , పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ ,చైతన్య భారతి భట్టిప్రోలు శ్రీనివాసరావు ,టిడిపి నాయకులు కోండ్రు శ్రీనివాస్, నీలాతి రమేష్ , విజ్జురోతి రాఘవులు, ఎన్సిసి మెజర్ డాక్టర్ ఏ వీరయ్య , రాష్ట్ర మున్సిపల్ మినిస్టియల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ కృష్ణ మోహన్ లు రామోజీరావు సేవలను కోనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . చివరగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి రామోజీరావుకు జోహార్లు అర్పించారు.

## జై ఆంధ్ర ( జై భారత్ ) ఎన్టీఆర్ జిల్లా కోశాధికారిగా ( ట్రెజరర్ ) పనితి లాల్

### రాష్ట్ర కమిటీ సభ్యులు కనకపుడి వెంకటేశ్వరరావు



విజయవాడ : జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారిగా ట్రెజరర్ పి లాల్ ని జాతీయ అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ ఆదేశాల మేరకు నియమించమని కనక పూడి వెంకటేశ్వర తెలిపారు . ఈయనకు మే 26 తారీఖున విజయవాడలో నియామక పత్రం జాతీయ అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ చేతుల మీద అందజేస్తామన్నారు . త్వరలో నందిగామలో ఆర్ టి ఐ 2005 చట్టం పై సమావేశం ఏర్పాటు చేసే అవగాహన కల్పిస్తామన్నారు .పదవి తీసుకున్న లాల్ కి కమిటీ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు .

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం తొలి తరం పాత్రికేయులు



హైదరాబాద్ : ప్రకాశం అధ్యయన సంస్థ ప్రధాన కార్యదర్శి టంగుటూరి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రకాశం ఆంధ్రప్రదేశ్ ఒంగోలులో జన్మించారని మద్రాస్ మహానగరంలో మొట్టమొదటి గా స్వరాజ్య పత్రికను స్థాపించిన తెలుగు తేజం ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు అని ఆయన జీవిత చరిత్ర పైన మరియు పత్రికా రంగంలో ఆయన చేసిన సేవలు పైన ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ప్రధాన కార్యదర్శి టంగుటూరు శ్రీరామ్ తెలిపారు పత్రికా రంగానికి ఎనలేని సేవలు అందించారు అని తన సర్వస్వాన్ని హారతి కర్పూరం గా తన మానస పుత్రిక స్వరాజ్య పేపర్ పోషణకి ఖర్చు చేసిన మహోన్నత వ్యక్తి అని టంగుటూరి శ్రీరామ్ అన్నారు .పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం సమావేశం వివరాలు జూలై 20 న మీడియా ప్రకటన ద్వారా తెలియజేస్తామన్నారు

# ఘనంగా డా. బివి రాజు 22వ వర్ధంతి




భీమవరం ,జూన్ 8 (రాయల్ జర్నలిజం):శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, బీవీ రాజు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డా. బివి రాజు 22వ వర్ధంతి పురస్కరించుకుని శనివారం చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పలు సేవా కార్యక్రమములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఉన్న డా. బివి రాజు సమాధి వద్ద శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, బీవీ రాజు ఫౌండేషన్ కు చెందిన వివిద కాశశాలలు డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు డా. బివి రాజును ఆదర్శముగా తీసుకుని ఆకాంక్షిస్తూ, ఫాదర్ ఎఫ్.ఎం.ఎల్.ఆర్ సెంటర్ (శృంగవృక్షం)నందు 100 మంది లేప్రస్సి రోగులకు బియ్యం, మామిడి కాయలు, బ్రెడ్, బిస్కట్లు పంపిణీ చేశారు. అలాగే సెంట్ మేరిక్ లెప్రస్సి సెంటర్ నందు గల లెప్రస్సీ, ఎయిడ్స్, టిబి రోగులకు 50,000 రూపాయలు విలువగల మందులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు . బీవీ రాజు మార్గ్(కుముదవల్లి), స్థానిక బివి రాజు మున్సిపల్ పార్క్ వద్దు ఉన్న డా బి వి రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.


## రామోజీరావు మృతి తెలుగు పత్రిక రంగానికి తీరని లోటు

### కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తీవ్ర సంతాపం



కొత్తపేట ఆలమూరు ,జూన్ 8 (రాయల్ జర్నలిజం):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ఈనాడు గ్రూప్ చైర్మన్ చిలుకూరి రామోజీరావు మృతి పత్రిక రంగానికి తీరని లోటని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. రామోజీరావు మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన లేని తెలుగు పత్రిక రంగం ఊహించుకోవడమే కష్టంగా ఉందని ఆయన అన్నారు. రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు బండారు శ్రీనివాస్ సంతాపం తెలియజేశారు.

# జర్నలిజంలో విలువలకు రామోజీరావు ప్రతీక..



కొత్తపేట ,జూన్ 8 (రాయల్ జర్నలిజం):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట పత్రికా రంగంలో, నిజ జీవితంలో విలువలతో కూడిన జీవితాన్ని అందించిన మహా మనిషి రామోజీరావు ఇక లేరన్న వాస్తవం దిగ్భ్రాంతికి గురి చేసింది ...తెలుగు భాషా అభ్యున్నతికి విశేష కృషి జరిపిన రామోజీరావు కీర్తి తెలుగు నేల ఉన్నంతకాలం విలసిల్లుతూనే ఉంటుంది.ఈనాడు గ్రూపు సంస్థల అధినేతగా, రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాతగా, నిఖార్సైన తెలుగు భాషాభిమానిగా చెరుకూరి రామయ్య అలియాస్ రామోజీరావు జ్ఞప్తికి వస్తూనే ఉంటారు.. వారికి అశ్రునయనాలతోఅంజలిఘటిస్తున్నాను.బండారు సత్యానందరావు.కొత్తపేట ఎమ్మెల్యే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు.

## గేమ్ ఛేంజర్ చిత్రీకరణలో రామోజీ రావు అశ్రు నివాళ్లు అర్పించిన రామ్ చరణ్ - దర్శకుడు శంకర్

కొత్తపేట ,జూన్ 8 (రాయల్ జర్నలిజం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పత్రికా రంగంలో చెరగని ముద్ర వేసిన ఈనాడు సంస్థల అధినేత, దిగ్గజ పాత్రికేయులు రామోజీరావు మరణం అత్యంత బాధాకరం. ఈ రోజు రాజమండ్రిలో గేమ్ ఛేంజర్ చిత్రీకరణ చేస్తున్న రామ్ చరణ్... రామోజీ రావు అశ్రు నివాళులు అర్పించారు. ఆయనతో పాటు దర్శకులు శంకర్, నటులు సునీల్ రఘు కారుమంచి ఇతర చిత్ర బృంద సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.



## ఎన్టీఆర్ జిల్లాకు జై ఆంధ్ర ( జై భారత్ ) రాష్ట్రాల కమిటీ సభ్యులుగా బి ద్వివేది నియామకం



గొల్లపూడి ,జూన్ 8 (రాయల్ జర్నలిజం):: జై తెలంగాణ ( జై భారత్ ) సమాచార హక్కు సంఘం అసోసియేషన్ సలహాదారుల సభ్యురాలు ఎస్ వాణి ప్రదీప్ మాట్లాడుతూ ం ఏపీ తెలంగాణ రాష్ట్రాల కమిటీ సభ్యులుగా ద్వివేదిని నియమిం చామని తెలిపారు . ఏపీ తెలంగాణలో నూతన కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ఆమె మీడియా ప్రకటనలో తెలిపారు . పదవి తీసుకున్న ద్వివేది మాట్లాడుతూ నవంబర్ 17వ తారీఖున జాతీయ అధ్యక్షులు బీ హెచ్ సుమిత్రానందన్ ఆదేశాల మేరకు విజయవాడలో ఘనంగా మూడో వార్షికోత్సవ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు .ఆర్టిఐ 2005 చట్టంపై అవగాహన కల్పిస్తామన్నారు .

# బర్డ్ ఫ్లూతో మృతి చెందిన మొదటి వ్యక్తి.. చికెన్ తినాలా వద్దా.. తెలంగాణ ప్రభుత్వం సూచనలివే..



అమరావతి : బర్డ్ ఫ్లూ కారణంగా ప్రపంచంలోనే మొదటి మానవ మరణం మెక్సికోలో నమోదైంది. ప్రపంచంలో ఏవియన్ ఇన్ఫ్లుయెంజా (హెచ్5ఎన్1) కారణంగా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, జార?ండ్‌లలో కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 7 శుక్రవారం నాడు తెలంగాణ ఆరోగ్య శాఖ కీలక సూచనలు జారీ చేసింది. బర్డ్ ఫ్లూ కారణంగా ప్రపంచంలోనే మొదటి మానవ మరణం సంభవించినట్లు ప్రకటించింది. ఈ కేసు మెక్సికోలో నమోదైనట్లు స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ %ఔనూ% తెలిపిన వివరాల ప్రకారం, 59 ఏళ్ల వ్యక్తి గత కొంత కాలంగా తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అతిసారం, వికారంతో బాధపడినట్లు ప్రకటించింది. చికిత్స పొందుతూ మరణించినట్లు ప్రకటన విడుదల చేసిందని తెలంగాణ ఆరోగ్య శాఖ తెలిపింది. దీనిపై ప్రజలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ సూచించింది. అయితే, ఇప్పటివరకు రాష్ట్రంలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని క్లారిటీ ఇచ్చింది. ప్రముఖ ఇంగ్లీష్ పత్రిక ది హిందూ నివేదిక ప్రకారం.. గాలి ద్వారా సంక్రమించే ఇలాంటి వ్యాధులకు ప్రధాన కారణం పక్షిజాతి జంతువులే అని తెలిపింది. ఈ జాబితాలో అధికంగా కోళ్లు, బాతులు ఇతర పక్షులు ఉన్నట్లు వివరించింది. ఇవి సాధారణంగా పెద్ద సంఖ్యలో అనారోగ్య సమస్యలకు గురి చేస్తాయని తెలిపింది. ఒకరికి సోకితే ఆ వ్యాధి వ్యాప్తి అతి తక్కువ సమయంలో ఎక్కువ మందికి ప్రబలే అవకాశం ఉందని పేర్కొంది. ముఖ్యంగా పెరటి పక్షులు, పావురాలు ఇలా ఇతర జాతులతో సహా, మానవులు పెంచుకునే కొన్ని రకాలా అటవీజాతి పక్షుల కారణంగా కూడా అధిక ప్రమాదం ఉందని తన నివేదికలో పొందుపరిచింది. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెప్పింది. ఇంట్లో పెంచుకునే పక్షులే కాకుండా లైవ్ బర్డ్ మార్కెట్లు, కోళ్ల ఫారమ్ లద్వారా కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉన్నట్లు తెలిపింది. వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన పక్షుల జాతి నుంచి కూడా సంక్రమించే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ముఖ్యంగా పొలాలలో పౌల్ట్రీని నిర్వహించే వ్యక్తులు, అలాగే పౌల్ట్రీ కీపర్లు, పక్షులు ఉండే పరిసరాలకు దగ్గరగా ఉండే వారు, తరచుగా ఆ ప్రాంతాల్లో సంచరించడం వలన అధిక ప్రమాదం సంభవిచే అవకాశం ఉందని పేర్కొంది.

**బర్డ్ ఫ్లూ నిరోధించడానికి ముఖ్య సూచనలు..**

వ్యాధి సోకిన లేదా అనుమానిత పక్షులు, జంతువులతో సన్నిహిత సంబంధాన్ని నివారించడం. అలాంటి లక్షణాలు ఉన్న జంతువులు, వ్యక్తులకు దూరంగా ఉండటం. చికెన్, గుడ్లు లాంటివి పచ్చిగా లేదా తక్కువగా ఉడికించిన వాటిని తినకపోవడం. ముఖ్యంగా పౌల్ట్రీ ఉత్పత్తులకు దూరంగా ఉండటం. ఒకవేళ తినాలనిపిస్తే అందులోని వైరస్?ను చంపడానికి 70°C వరకు ఉడికించాలి. పౌల్ట్రీ గుడ్లను తాకిన తర్వాత చేతులు బాగా సబ్బుతో కడగాలి. చేతులు శుభ్రంగా కడగకుండా శరీరంలోని వివిధ భాగాలకు, చర్మానికి తాకకుండా జాగ్రత్తలు వహించాలి. శానిటైజర్ వాడకం, పరిశుభ్రత పాటించడం తప్పనిసరి. అనారోగ్యంగా ఉన్నప్పుడు లేదా అనారోగ్యంతో ఉన్నవారి బట్టలు, పాత్రలు, ఇతర వస్తువుల తాకడం మానుకోవాలి.


# ఏపీ ప్రత్యేక హోదాపై నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు..

అమరావతి : ఏపీ ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిందని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏపీ ప్రత్యేక హోదాతో పాటు పలు అంశాల గురించి ఆయన మాట్లాడారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడానికి కేంద్రం ఒప్పుకోకపోవడంతోనే 2018లో తన తండ్రి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారని తెలిపారు. 62 ఏళ్లుగా అందరం కలిసి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. అంతే కాకుండా విభజనకు ముందు ఏపీ ఆర్థిక రాజధానిగా ఉండేదని అన్నారు. విభజన సమయంలో హామీలిచ్చిన కేంద్రాన్ని వాటిని అమలు చేయాలని కోరామని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ భాగస్వామ్యంతో రాష్ట్రం, దేశ అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు. 2014లో ఏపీ ప్రజల మెజారిటీ అభిప్రాయానికి వ్యతిరేకంగా రాష్ట్రం రెండుగా విభజించబడిందని అన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు రావడానికి అనుకూలమైన పరిస్థితులను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగాలను



సృష్టించడమే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమికి బేషరతుగా మద్దతు ఇస్తామని అన్నారు. అందుకు బదులుగా ఏపీకి సంబంధించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కేంద్రం సహకారాలను కోరుతామని అన్నారు. కేంద్రం నుంచి తమకు పూర్తి మద్దతు కావాలని అన్నారు. పార్టీ ప్రయోజనాల కన్నా.. రాష్ట్ర ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యతన ఇస్తామని చెప్పారు.


# ఘోర ప్రమాదం.. భక్తులతో నిండిన బస్సు బోల్తా.. ఇద్దరు మృతి.. 35 మందికి గాయాలు



అమరావతి : ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లోని ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర ప్రమాదం జరిగింది. ఇక్కడ జమ్మూలోని వైష్ణో దేవిని దర్శించుకుని ఛత్తీస్‌గఢ్ వెళ్తున్న భక్తుల బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనతో ఘటనా స్థలంలో ఒక్కసారిగా కలకలం రేగింది. అది చూసిన ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. చుట్టుపక్కల వారి సహాయంతో బస్సులో నుంచి ప్రజలను బయటకు తీశారు. ఈ ప్రమాదంలో బాలికతో సహా ఇద్దరు మృతి చెందారు. దాదాపు 35 మంది భక్తులు గాయపడ్డారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ప్రమాదం జరిగినట్లు సమాచారం. నాసిర్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిలోమీటరు నంబర్ 51 సమీపంలో ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ప్రమాదం జరిగింది. మే 28న వైష్ణో దేవిని దర్శించుకోవడానికి ఛత్తీస్‌గఢ్ నుండి జమ్మూకి భక్తులతో నిండిన బస్సు బయలుదేరింది. బస్సులో ప్రయాణిస్తున్న 65 మంది ఛత్తీస్‌గఢ్ వాసులు. మాత వైష్ణో దేవి దర్శనం అనంతరం భక్తులు బృందావనానికి చేరుకున్నారు. ప్రయాగ్‌రాజ్ మీదుగా చత్తీస్‌గఢ్ వెళ్లేందుకు నిన్న రాత్రి 1 గంట ప్రాంతంలో ఇక్కడి నుంచి బయలుదేరారు. కిమీ 51 సమీపంలో డ్రైవర్ నిద్రపోవడంతో బస్సు అదుపు తప్పి ఎక్స్‌ప్రెస్‌వే దిగువన లోతైన గొయ్యిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 35 మందికి పైగా భక్తులు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మహిళ, చిన్నారి మృతి చెందారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, యూపీడీఏ బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. ఈ బృందం క్షతగాత్రులను ఫిరోజాబాద్‌లోని సమీప ఆసుపత్రి మరియు వైద్య కళాశాలకు చేర్చింది. మృతదేహాలను అదుపులోకి తీసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కాగా వార్త రాసే వరకు మృతులిద్దరి పేర్లు తెలియరాలేదు. ఉదయం ఎక్స్‌ప్రెస్‌వేపై డ్రైవర్ నిద్రమత్తులో పడి ఉంటాడని రూరల్ ఎస్పీ రణవిజయ్ సింగ్ తెలిపారు. దీంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కాగా, 35 మంది గాయపడ్డారు. అందరూ చికిత్స పొందుతున్నారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు..భారీగా పార్టీలు మారనున్న ఎమ్మెల్యేలు!

న్యూఢిల్లీ : గత ఏడాదిన్నర కాలంగా మహారాష్ట్ర రాజకీయాలు నిరంతరం సంచలనాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఏకంగా రెండు ప్రముఖ పార్టీలు శివసేన, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీపీ)లు వర్గాలుగా చీలిపోయాయి. అయితే ఈ చీలికల అనంతరం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన(యూబీటీ), శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ(ఎస్పీ) పార్టీలు సత్తా చాటాయి. మొత్తం 48 స్థానాలకు గాను ఈ రెండు పార్టీలు 9 స్థానాల్లో గెలుపొందగా.. వారితో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ 13 సీట్లు గెలుచుకుంది. ఈ నేపథ్యంలోనే గతంలో శివసేనను వీడిన ఎమ్మెల్యేలు, ఎన్సీపీ నుంచి వెళ్లిన నేతలు ఉద్ధవ్, శరద్ పవార్ వర్గాల్లో చేరేందుకు ఆసక్తి కనపరుస్తున్నట్టు తెలుస్తోంది. అజిత్ పవార్ ఎన్సీపీకి చెందిన సుమారు 10-15 మంది ఎమ్మెల్యేలు శరద్ పవార్‌తో టచ్‌లో ఉన్నారని కథనాలు రాగా.. తాజాగా సీఎం షిండే వర్గంలోని సుమారు ఆరుగురు ఎమ్మెల్యేలు ఉద్ధవ్‌తో టచ్‌లో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. దీంతో మహారాష్ట్ర రాజకీయాలు మరోసారి ఆసక్తి కరంగా మారాయి. అయితే గతంలో పార్టీని వీడిన ఎమ్మెల్యేలు తిరిగి వస్తే వారిని ఉద్ధవ్, శరద్ పవార్‌లు తమ వర్గంలో చేర్చుకుంటారా లేదా అన్న అనుమానం నెలకొంది. మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే భారీగా రాజకీయ పరిణామాలు చోటు



చేసుకుంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యేలు పార్టీలు మారే చాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వాలు సైతం మారే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, మహారాష్ట్రలో ఎన్డీయే ఓటమికి బాధ్యత వహిస్తూ మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రాజీనామాకు సిద్ధమైన విషయం తెలిసిందే. అయితే అమిత్ షా సూచనలతో తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్టు సమాచారం. ఫడ్నవీస్ రాజీనామా చేస్తే బీజేపీ మంత్రి గిరీష్ మహాజన్‌ను ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంగా నియమించే అవకాశం ఉందని పలు కథనాలు పేర్కొన్నాయి.

# బిఆర్ఎస్ స్థానాన్ని భర్తీ చేసే పనిలో చంద్రబాబు



అమరావతి : తెలుగుదేశం పార్టీకి ఇది మంచి సమయం. ఏపీలో కూటమిగా వెళ్లినా.. సొంతంగానే ప్రభుత్వ ఏర్పాటుకు తగ్గట్టు మెజారిటీ సాధించారు. 16 లోక్సభ స్థానాలను దక్కించుకున్నారు. కేంద్రంలో కీలకంగా మారారు. కింగ్ మేకర్ గా అవతరించారు. ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురైనా.. కేంద్ర పెద్దలు ప్రాధాన్యం ఇవ్వక తప్పడం లేదు. దీంతో పార్టీలో ఒక రకమైన జోష్ కనిపిస్తోంది. ఇదే జోష్ తో తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ అచేతన అవస్థను తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నారు. గతంలో టిడిపి స్థానాన్ని బిఆర్ఎస్ భర్తీ చేయగా

**.. తిరిగి ఆ స్థానాన్ని పొందడానికి చంద్రబాబు పావులు కదపనున్నారు.**

ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ప్రధాన ప్రతిపక్ష పాత్రను బిజెపి పోషిస్తోంది. అసెంబ్లీ సీట్ల పరంగా బిఆర్ఎస్ ప్రతిపక్ష హోదా దక్కినా.. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో చతికిల పడింది. ఒక్క సీటు కూడా దక్కలేదు. ఆ పార్టీ పతనం రోజురోజుకూ పెరుగుతోంది. ఆ పార్టీ ఉనికి ప్రమాదంలో పడింది. దీంతో ఇప్పుడు తెలంగాణలో బిఆర్ఎస్ స్థానాన్ని ఆక్రమించుకునే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. కెసిఆర్ తెలుగుదేశం పార్టీ నుంచి వెళ్లి టిఆర్ఎస్ ను స్థాపించారు. సుదీర్ఘకాలం ఉద్యమం చేసి తెలంగాణ సాధించారు. అదే తెలంగాణకు సీఎం అయ్యారు. అప్పటివరకు ఉద్యమాన్ని నమ్ముకున్న కేసీఆర్.. బంగారు తెలంగాణ సాధనలో తెలుగుదేశం పార్టీలో ఉన్న నేతలను తన వైపు తిప్పుకున్నారు. పార్టీ క్యాడర్ను ఆకర్షించారు. వరుసగా రెండుసార్లు తెలంగాణలో అధికారంలోకి వచ్చారు. కానీ ప్రజలు కేసీఆర్ చర్యలను తిరస్కరించడం ప్రారంభించారు. దీంతో కేసీఆర్ను నమ్ముకుని వెళ్లిన టిడిపి పాత నాయకత్వం, క్యాడర్ ఆందోళనతో ఉంది. వారందరూ టిడిపి గూటికి చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏపీలో కూటమి సక్సెస్ అయ్యింది. టిడిపి, బిజెపి, జనసేన కలయిక వర్కౌట్ అయ్యింది. ఆ కూటమి గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఇదే పొత్తు ఫార్ములాను తెలంగాణలోనూ కొనసాగిస్తే తిరిగి పుంజుకునే అవకాశం ఉందన్నది చంద్రబాబు ఆలోచన. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు చంద్రబాబు అక్కడ టిడిపి బలోపేతం పై ఫోకస్ పెట్టారు. కాసాని జ్ఞానేశ్వర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. కానీ టిడిపి పోటీ చేయలేకపోవడంతో అసంతృప్తికి గురైన జ్ఞానేశ్వర్ పార్టీని విడిచిపెట్టి వెళ్లిపోయారు. ఇప్పుడు ఏపీలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తెలంగాణ టిడిపి పై చంద్రబాబు దృష్టి పెట్టనున్నారు. ముందుగా ఖాళీగా ఉన్న టీటిడిపి అధ్యక్ష పదవిని భర్తీ చేయనున్నారు. ఇందుకుగాను సమర్థ వంతమైన నేత కోసం చంద్రబాబు అన్వేషిస్తున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాతనే దీనిపై ఒక క్లారిటీ రానుంది.

# అప్పుడు అపాయింట్మెంట్.. ఇప్పుడు నేరుగా జగన్ ను కలుస్తున్న వైసీపీ నేతలు

అమరావతి : వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జగన్ ను కలవాలంటే ఒక ప్రహసనమే. అపాయింట్మెంట్ తీసుకుంటే కానీ కుదిరే పని కాదు. అయితే ఇది అందరికీ కాదు. కొద్దిమందికి మాత్రమే కలిసేందుకు అనుమతి ఇచ్చేవారు. తనకు ఎంపీగా పోటీ చేయాలని ఉందని.. ఆ మాట చెప్పేందుకు జగన్ అపాయింట్మెంట్ కోరితే ఇవ్వలేదని.. అందుకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయానని.. సాలూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్న కోటరీ కొంప ముంచిందని జక్కంపూడి రాజా, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వంటి వారు బాహటంగానే చెప్పుకొస్తున్నారు. అయితే ఉన్నప్పుడు అలా వ్యవహరించారు జగన్. నాలుగు రోజుల కిందట ఓటమి ఎదురయ్యేసరికి ఇప్పుడు జగన్ ను కలిసేందుకు అపాయింట్మెంట్ అవసరం లేదు. నేరుగా చాలామంది వచ్చి కలిసి వెళ్తున్నారు. గతంలో ఈ పరిస్థితి ఉంటే.. ఇలాంటి దుస్థితి వచ్చి ఉండేది కాదు కదా అన్న కామెంట్స్ ఇప్పుడు ప్రారంభమయ్యాయి. ఒకప్పుడు సొంత పార్టీ నాయకులను కలిసేందుకు అపాయింట్మెంట్ ఇవ్వలేదు జగన్. కానీ కాలం మారింది. దారుణ పరాజయం పలకరించింది. ఇప్పుడు పెద్దగా పని లేకపోవడంతో ఎవరు వచ్చినా కలుస్తున్నారని తెలిసింది. తాడేపల్లి కోటలో రాజుల భావించి జగన్ ఎవరితో కలిసేందుకు ఇష్టపడేవారు కాదు. ఎవరినీ తన దగ్గర కూడా రానిచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు అందరితో మాట్లాడుతున్నట్లు సమాచారం. జగన్ లో ఈ మార్పు చూసి వైసిపి నేతలు సైతం షాక్ అవుతున్నారు. ఎంతలో ఎంత మార్పు అంటూ సెటైర్లు వేసుకుంటున్నారు. 2019 ఎన్నికల్లో సూపర్ విక్టరీ



సాధించారు జగన్. అదంతా తన సొంత విజయం అని భావించారు. ఎమ్మెల్యేలంతా తన ఫోటోతో గెలిచారన్నది జగన్ ఆలోచన. అందుకే గెలిచిన తరువాత చుట్టూ కోటరీని ఏర్పాటు చేసుకున్నారు. తాను ఒక రాజు నన్న రీతిలో నియంతృత్వ పోకడలకు వెళ్లిపోయారు. సొంత పార్టీ నేతలను కలిసేందుకు కూడా ఇష్టపడేవారు కాదు. పార్టీ ఎమ్మెల్యేలు అపాయింట్మెంట్ కోరినా దక్కేది కాదు. వైసీపీలో ఇదొక ప్రధానమైన అసంతృప్తి కూడా. అయితే ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ కు నేరుగా ఎవరైనా వెళ్ళవచ్చు. అపాయింట్మెంట్ అవసరం లేదు. వస్తున్నామని సమాచారం ఇస్తే చాలు. గత మూడు రోజులుగా చాలామంది వైసిపి నేతలు ప్రతిరోజు జగన్ ను కలుస్తున్నారు. వీళ్ళు ఎవరు అపాయింట్మెంట్ కోరడం లేదు. గత ఐదు సంవత్సరాలుగా ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని.. కనీసం మంత్రుల ద్వారా కలిసేందుకు ప్రయత్నించిన వీలుపడేది కాదని.. ఈ ఓటమితో నైనా పార్టీ నేతలు, కార్యకర్తలతో జగన్ కు కలిసే అవకాశం వచ్చిందనే సెటైర్లు పడుతున్నాయి.

# చెత్త పన్ను ఎత్తివేశారోచ్, ఊపిరి పీల్చుకుంటున్న నగర, పట్టణ ప్రజలు




అమరావతి : చెత్త పన్ను. ఈ పన్ను చెల్లించకపోతే ఎక్కడెక్కడో వున్న చెత్తనంతా ఇంటి ముందు పోసి నానా ఇబ్బందులకు గురిచేసేవారన్న ఆరోపణలున్నాయి. ఇలాంటి ఇబ్బందులకు గురి చేసిన చెత్త పన్ను వసూలును బంద్ చేస్తున్నట్లు అధికారులకు మౌఖిక ఆదేశాలు అందాయి. కూటమి ప్రభుత్వం రాగానే చెత్త పన్నును నిలిపివేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ మేరకు ఇకపై చెత్త పన్ను వసూళ్లను నిలిపివేయాలని అధికారులకు సమాచారం వచ్చినట్లు తెలుస్తోంది.

**చెత్తతో ఏటా రూ. 200 కోట్ల వడ్డన**

ప్రజల నుంచి నెలకి రూ. 50 నుంచి రూ. 150 వరకూ ఒక్కో ఇంటి నుంచి వసూలు చేస్తున్న చెత్త పన్ను ద్వారా ప్రభుత్వానికి రూ. 200 కోట్లు సమకూరేది. ఈ చెత్త పన్నును 2021లో వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అప్పట్లో ఈ పన్ను విధించడంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం ఎంతమాత్రం వెనుకడుగు వేయలేదు. చెత్త పన్నును బలవంతంగా ప్రజల నుంచి వసూలు చేసింది. ఇదిలావుండగానే ఆస్తి పన్నును కూడా ఏటా 15 శాతం చొప్పున పెంచుతూ ప్రజల నడ్డి విరిచారు. సొంత ఇల్లు వున్న యజమానులు ఏటా దాదాపు రూ. 3500 కట్టాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో ఈ ఆస్తి పన్ను ఆరు నెలలకి కేవలం రూ. 400గా వుంది. ఏడాదికి చూసుకున్న రూ. 1000 దాటదు. అది కూడా మెట్రోపాలిటిన్ సిటీ అయిన చెన్నైలోనే ఇలా వుంటే మన రాష్ట్రంలోని విజయవాడ లాంటి నగరంలో ఇది మూడింతలు ఎక్కువగా వున్నది. ఇంకా కరెంట్ బిల్లులు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఇబ్బడిముబ్బడిగా కరెంటు చార్జీలు పెంచేసింది. ఒక ఇంట్లో ఒక ఫ్యాను, ఏసీ వాడితే చాలు... బిల్లు నెలకి రూ. 1000 దాటుతుంది. ఇక వాషింగ్ మెషీన్ వంటివి వాడితే రూ. 2000 దాటిపోతుంది. ఐతే పొరుగు రాష్ట్రం తమిళనాడులో ఈ కరెంటు బిల్లు రెండు నెలలకి రూ. 1000 దరిదాపుల్లో వుంటుంది. ఇలా ఏ ప్రకారం చూసినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాన్య ప్రజలపై పన్నులు, విద్యుత్ చార్జీల వడ్డనతో బెంబేలెత్తిపోయారు. వైసిపి ఓటమికి ఇవి కూడా కారణం అనే వాదన వుంది.

# కాసులు కురిపిస్తున్న టమాట

కోలారు: టమాట ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫలితంగా రైతులకు మార్కెట్‌లో కాసుల పంట పండుతోంది. రెండు రోజులుగా కోలారు ఏపీఎంసీ మార్కెట్‌లో 15 కిలోల నాణ్యమైన టమాట బాక్సు ధర రూ. 700 పలికింది. టోకు మార్కెట్‌లో కిలో ధర రూ. 45 నుంచి రూ. 50 వరకు ఉంది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వేసవి కారణంగా దిగుబడి గణనీయంగా తగ్గడంతో మార్కెట్‌కు పెద్దగా సరుకు రావడం లేదు. దీంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఏపీఎంసీ మార్కెట్ యార్డుకు గురువారం 8500 క్వింటాళ్ల టమాట వచ్చింది. గత సంవత్సరం ఇదే సీజన్లో మార్కెట్‌కు దాదాపు 15 వేల క్వింటాళ్ల దిగుబడి ఉండింది. ఏప్రిల్ నెలలో విపరీతమైన ఎండలు, ప్రస్తుతం కురుస్తున్న వానలకు టమాట దిగుబడి తగ్గుతోందని రైతులు అంటున్నారు. తెగుళ్ల బాధ, వాతావరణ వైపరీత్యం వల్ల కూడా టమాటా దిగుబడి బాగా తగ్గిందని రైతులు అంటున్నారు. వాతావరణంలో మార్పులను చూసి రైతులు కూడా



టమాటా సాగుకు విముఖత చూపడం వల్ల దిగుబడి తగ్గిందని ఏపీఎంసీ మార్కెట్ యార్డు సెక్రటరీ విజయలక్ష్మి తెలిపారు. రాబోయే 15 రోజుల్లో మార్కెట్‌కు టమాట సరఫరా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. టమాట ధరలు రైతులకు లాభాలు కురిపిస్తుండగా వినియోగదారులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

# మళ్లీ లక్షకు చేరిన వెండి.. బంగారం ధరలూ జంప్..



అమరావతి : కొన్ని రోజులుగా తగ్గుతున్న బంగారం, వెండి ధరలు మరోసారి గరిష్ట స్థాయికి చేరాయి. 24 క్యారెట్ల బంగారం రూ.300 పెరిగి రూ.73,760 గా నమోదైంది.వెండి మాత్రం రూ.3వేలకు పైగా పెరిగి లక్షకు చేరువైంది. దీంతో ఇప్పట్లో బంగారం కొనడం కష్టమేనంటున్నారు. దేశీయంగా గురువారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే?బులియన్ మార్కెట్ ప్రకారం.. జూన్ 8న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,600గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.73,760 గా ఉంది. జూన్ 7న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.67,300తో విక్రయించారు. 10 గ్రాముల బంగారానికి శుక్రవారంతో పోలిస్తే శనివారం రూ.300 పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,760 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.73,900గా నమోదైంది.ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.67,600 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.73,760 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.68,400 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.74,630తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.67,600 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.73,760తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.67,600తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.73,760తో విక్రయిస్తున్నారు.బంగారం ధరలతో పాటు వెండి ధరలు భారీగా పెరిగాయి. శనివారం ఓవరాల్ గా కిలో వెండి రూ.96,000గా నమోదైంది. శుక్రవారంతో పోలిస్తే శనివారం రూ.3000లకు పైగా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం న్యూఢిల్లీలో కిలో వెండి రూ.96,000గా ఉంది. ముంబైలో రూ.96,000, చెన్నైలో రూ.1,06,600 బెంగుళూరులో 93,350, హైదరాబాద్ లో రూ. 1,00,600 తో విక్రయిస్తున్నారు.

# లోన్ కావాలా..? సిబిల్ స్కోర్ ఎంత ఉండాలంటే..




అమరావతి : అత్యవసర సమయంలో రుణం కావలసినపుడు బ్యాంకులను ఆశ్రయిస్తాం. ఆ సమయంలో బ్యాంకు సిబ్బంది ముందుగా మన సిబిల్ స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ చెక్ చేస్తారు.ఒకవేళ మన సిబిల్ స్కోర్ బాగుంటే మనకు లోన్ ఇస్తారు. లేదంటే లోన్ ఇవ్వకపోవచ్చు. దాదాపుగా ఏ బ్యాంకు అయినా ఈ సిబిల్‌స్కోర్ ఆధారంగానే లోన్ ఇస్తుంటాయి. కాబట్టి దీని గురించి అందరికీ అవగాహన ఉండాలి. సిబిల్‌స్కోర్‌కు సంబంధించిన కొన్ని ప్రాథమిక అంశాలను ఈ కథనంలో తెలుసుకుందాం.

**సిబిల్ స్కోర్ :** సిబిల్ స్కోర్ అనేది క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్(సిబిల్) వారిచే ఇవ్వబడే మూడంకెల సంఖ్య. ఇది 300 నుంచి 900 వరకు ఉంటుంది. ఒక వ్యక్తికి సంబంధించిన రుణాలు వాటికి సంబంధించిన చెల్లింపుల వివరాలను పరిగణలోకి తీసుకుని సిబిల్ స్కోర్ ఇస్తారు. క్రెడిట్ బ్యూరో దగ్గర వ్యక్తులు తీసుకున్న రుణాలు వాటి చెల్లింపుల వివరాలు అన్నీ ఉంటాయి. ఒక వ్యక్తి ఎంత లోన్ తీసుకున్నాడు? తీసుకున్న లోన్‌ను తిరిగి సకాలంలో చెల్లిస్తున్నాడా లేదా? అతనికి సంబంధించిన క్రెడిట్ కార్డు లావాదేవీలు ఇవన్నీ సిబిల్‌లో రికార్డు అవుతాయి. ఈ స్కోర్ 750-900 మధ్య ఉంటే మంచి రికార్డు ఉందని అర్థం.

**స్కోర్ ఎక్కువగా ఉంటే..**

సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉంటే త్వరగా లోన్ పొందే వీలుంది. మనం కోరుకున్న రుణం మొత్తాన్ని ఇచ్చే అవకాశం ఉంది. సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే రుణం రాదని కాదు. ఒక బ్యాంకులో లోన్ ఇవ్వకయినా మరో బ్యాంకు లోన్ ఇవ్వొచ్చు. అది ఆయా బ్యాంకుల పాలసీల మీద ఆధారపడి ఉంటుంది. ఒకవేళ తక్కువ స్కోర్ ఉ?న్నవారికి బ్యాంకులు అప్పు ఇచ్చినా ఎక్కువ వడ్డీ రేటుతో లోన్ ఇస్తాయి.

**సిబిల్ 750-900:** సిబిల్ స్కోర్ 750 నుంచి 900 మధ్యలో ఉంటే ఎటువంటి లోన్ అయినా సులభంగా పొందవచ్చు. అది కూడా తక్కువ వడ్డీరేటుతో పొందే అవకాశం ఉంటుంది.

**సిబిల్ 700-749:** స్కోర్ 700 నుంచి 749 మధ్యలో ఉంటే ఎలాంటి లోన్ అయినా పొందుతారు. కానీ ఎక్కువ వడ్డీ చెల్లించవలసి రావొచ్చు.

**సిబిల్ 650-699:** ఒకవేళ మీ స్కోర్ 650 నుంచి 699 మధ్యలో ఉంటే సెక్యూర్డ్ లోన్‌లు పొందగలరు. అంటే కారు లేదా ఇల్లు వంటి వాటి కోసం తీసుకునే లోన్. కానీ అన్‌సెక్యూర్డ్ లోన్ పొందలేరు. అంటే వ్యక్తిగత అవసరాల కోసం, చదువుల కోసం తీసుకునే లోన్లు, క్రెడిట్ కార్డు లోన్‌లు.

**సిబిల్ 550 కంటే తక్కువ:** ఒకవేళ మీ స్కోర్ 550 కన్నా తక్కువగా ఉంటే బ్యాంకులు మీకు లోన్ ఇవ్వడానికి అంతగా ఆసక్తిచూపవు.

**సిబిల్ స్కోర్ తెలుసుకోవడం ఎలా?**


క్రెడిట్ స్కోర్ లేదా సిబిల్ స్కోర్ తెలుసుకోవాలనుకుంటే దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. దానికోసం సిబిల్‌కు సంబందించిన అధికారక వెబ్‌సైట్ www.cibil.comలోకి వెళ్లాలి. ఆన్‌లైన్‌లో ఫారం పూర్తి చేయాలి. వ్యక్తిగత వివరాలు, పాన్ కార్డు, బ్యాంకుకు సంబందించిన వివరాలను ఇవ్వాలి. అన్ని వివరాలు ఇచ్చి సబ్మిట్ చేస్తే క్రెడిట్ రిపోర్ట్ మెయిల్ ద్వారా పంపిస్తారు.

# మంగళగిరిలో లోకేష్ భారీ విజయం.. ఐదు రోజుల్లో రూ. 237 కోట్ల ఆదాయం



అమరావతి : 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో ఉన్న టీడీపీ భారీ విజయం సాధించింది. అలాగే కేంద్రంలో బీజేపీకి ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడా సీట్లు రాకపోవడంతో టీడీపీ ఎంపీలు కీలక పాత్ర పోషించనున్నారు.అలాగే మంగళగిరిలో టీడీపీ జాతీయ కార్యదర్శి, మాజీ ఐటీ మంత్రి భారీ విజయం సాధించారు. దీంతో ఆయన మరోసారి ఏపీ ఐటీ మంత్రిగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. దీంతో వారికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ షేర్ల విలువలు నాలుగు రోజులుగా భారీగా పెరిగిపోతున్నాయి. ఎన్నికల ఫలితాలకు ముందు రోజు అయిన జూన్ 3న హెరిటేజ్ షేర్ విలువ రూ.424 గా ఉంది. ఎన్నికల ఫలితాల అనంతరం భారీగా పెరుగుతూ ప్రస్తుతం రూ. 661 కి చేరింది. దీంతో ఐదు రోజుల్లోనే నారా లోకేశ్ రూ.237.8 కోట్లు సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ హెరిటేజ్ సంస్థ ఆయన సతీమణి అయిన నారా బ్రాహ్మిణి ది. ఇందులో లోకేష్ కు 1,00,37,453 షేర్లు ఉన్నాయి.

# 18 ఏళ్లు నిండితే ఖాతాలో రూ.18 వేలు.. ఏపీ మహిళలకు కొత్త ప్రభుత్వం కానుక



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరబోతోంది. ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ బెస్ట్ ఇంప్రెషన్ అన్నట్లుగా తమ పాలన తీరు బాగుందనిపించుకునేందుకు కొత్త ప్రభుత్వం మహిళలను ఆకట్టుకునేందుకు కొత్త స్కీం ప్రారంభించాలని భావిస్తోంది.మేనిఫెస్టోలో చెప్పినట్లుగా 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. ఏడాదికి రూ.18 వేలు అందనుంది.

**మహిళలను ఆకట్టుకునేలా..**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళా ఓటర్లను ఆకట్టుకునేలా టీడీపీ ఈ స్కీం మేనిఫెస్టోలో పెట్టింది. ఓటరు అయిన ప్రతీ మహిళకు నెలకు రూ.1,500 చొప్పున అందిస్తామని ప్రకటించింది. వీటితో ఇంట్లోకి కావాల్సిన కూరగాయలు, పప్పు, ఉప్పు లాంటివి తీసుకోవచ్చు. దీంతో ఇంటి ఖర్చుల భారం తగ్గుతుందని ఏపీ మహిళలు భావించారు. దీంతో మహిళలు ఎన్నికల్లో టీడీపీకి జైకొట్టారు.

**అభివృద్ధి కూడా కావాలి..**

ఇదిలా ఉంటే.. ఏపీలో సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కూడా కావాలని ప్రజలు కోరుతున్నారు. జగన్ సర్కార్ కూడా అనేక సంక్షేమ పథకాలు అందించింది. కానీ, అభివృద్ధి కనిపిం చలేదు. ఈ క్రమంలోనే ఓటర్లు ఎన్నికల్లో ఆ పార్టీని తిరస్కరించారు. కొత్త ప్రభుత్వం కూడా అభివృద్ధిని వదిలేసి కేవలం సంక్షేమం తమ అజెండాగా ముందుకు వెళితే ప్రయోజనం ఉండదు, ఏపీ ప్రజలు దానిని స్వీకరించరు. ఇందుకు తాజా ఎన్నికల ఫలితాలే నిదర్శనం. మరోవైపు రాష్ట్రం విడిపోయి 10 ఏళ్లు అయినా.. ఏపీకి రాజధాని లేకుండా పోయింది. ఇది కూడా వైసీపీ ఓటమికి కారణం.

**రాజధాని కావాలని..**

కొత్త ప్రభుత్వం అయినా రాజధాని నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారు. అది చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మారు. అందుకే జగన్ సర్కార్‌ను సాగనంపారు. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబు నాయుడు కీలకం కావడంతో ఈ పని కూడా సులువు అవుతుందని భావిస్తున్నారు.

**మేనిఫెస్టోలో కీలక పథకాలు..**

ఇదిలా ఉండగా టీడీపీ మేనిఫెస్టోలో కీలక పథకాలు ప్రకటించింది. మెగా డీఎస్సీ ఫైల్ పై మొదటి సంతకం, సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్, బీసీలకు 50 ఏళ్లకే రూ.4 వేల పింఛన్, యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం వంటివి ఉన్నాయి.

# 22 శాతం వడ్డీతో బిల్లులు చెల్లిస్తాం : బండారు



దేవరాపల్లి, కె.కోటపాడు,: తెదేపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు చేసి, నేటికీ బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందుల్లో చిక్కుకున్న వారందరికీ 22 శాతం వడ్డీతో చెల్లించే బాధ్యత తీసుకుంటానని మాడుగుల ఎమ్మెల్యేగా గెలుపొందిన బండారు సత్యనారాయణమూర్తి హామీ ఇచ్చారు.దేవరాపల్లిలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఇంట్లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. నీరు-చెట్టు, గోకులం, ఎస్టీఎఫ్, ఉపాధి హామీ పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగిందన్నారు. అప్పట్నుంచి ఆర్థికంగా ఇబ్బందుల్లో చిక్కుకున్న వారందరికీ న్యాయం చేస్తామన్నారు. ఎన్టీఆర్ గృహ పథకం కింద ఒక్క రూపాయి బిల్లు పడి, నేటికీ బిల్లులు రాని వారికీ చెల్లిస్తామన్నారు. కాలనీ ఇళ్లు మంజూరు కాని వారికి స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తామన్నారు.

**కార్యకర్తలకు అండగా నిలుస్తా**

ప్రజలకు మేలు జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తాయని బండారు సత్యానారాయణమూర్తి పేర్కొన్నారు. అనకాపల్లి ఎంపీగా గెలుపొందిన సీఎం రమేశ్‌తో కలిసి మాడుగుల నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. కాశీపురంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. తెదేపా కార్యకర్తలకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. వర్గ రాజకీయాలకు స్వస్తి పలకాలని పార్టీకి చేటు తెచ్చేలా వ్యవహరిస్తే ఎంతటి వారైనా దగ్గరకు రానిచ్చేది లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసుల్లో ఇరుక్కున్న వారికి ఆ కేసుల నుంచి విముక్తి కలిగించాలంటూ అర్జీలు అందజేద్దామన్నారు. సమావేశం అనంతరం తెదేపా నాయకులు బండారును సత్కరించారు. నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు పీవీజీ కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, రొంగలి మహేశ్, వెంకటరమణ, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాల మీదకు వందే భారత్ బుల్లెట్ రైలు..వేగం ఎంతో తెలుసా?



అమరావతి : మన చుట్టుపక్కల ఉన్న చాలా దేశాల్లో ఇప్పటికే బుల్లెట్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. మనదేశంలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని బుల్లెట్ ట్రైన్ కోసం ఎదురుచూస్తున్నారు ప్రజలు.ఇదే సమయంలో వందే భారత్ ను గతేడాది పట్టాల మీదకు తీసుకొచ్చింది ఇండియన్ రైల్వేస్. ఇప్పుడు బుల్లెట్ రైలు వంతు వచ్చింది. అహ్మదాబాద్-ముంబై మార్గంలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ పని శరవేగంగా జరుగుతోంది. ఇదిలాఉంటే,స్వదేశీ బుల్లెట్ రైలును ప్రారంభించేందుకు భారత్ సన్నాహాలు చేస్తోంది. భారత్‌లో తయారు చేయనున్న ఈ బుల్లెట్ రైలు వేగం గంటకు 250 కిలోమీటర్ల వరకు ఉంటుందట.ఓ నివేదిక ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2 స్టాండర్డ్ గేజ్ బుల్లెట్ రైళ్లను తయారు చేసే పనిని చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీకి ఇండియన్ రైల్వేస్ అప్పగించింది. ఐసీఎఫ్ చెన్నైకి కొన్ని వారాల క్రితమే రైల్వే నుంచి ఈ ఆర్డర్ వచ్చిందట. మనదేశంలో గంటకు 250 కిలోమీటర్ల వేగంతో నడిచే రైళ్లను తయారు చేయడం ఇదే తొలిసారి. ఈ రెండు బుల్లెట్ రైళ్లు ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్‌లో నడుస్తాయంట.వందే భారత్ బుల్లెట్ రైలు నిర్మాణం కోసం జపాన్ రోలింగ్ స్టాక్ సప్లయర్స్, హిటాచీ, కవాసకీలతో చర్చలు జరుగుతున్నాయి. 2018లో 10 కోచ్‌ల బుల్లెట్ రైలు నిర్మాణానికి రూ.389 కోట్లు ఖర్చు చేశారు. కానీ ఈ వ్యయం 2023 నాటికి రూ.460 కోట్లకు పెరిగింది. బుల్లెట్ రైలును సరఫరా చేసేందుకు జపాన్ కంపెనీ సిద్ధంగా ఉంది కానీ ఈ ఆఫర్ ధరకు కొనుగోలు చేసేందుకు రైల్వేశాఖ సిద్ధంగా లేదు.కాగా,భారతదేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ పూర్తి చేయడంలో జాప్యం జరుగుతోంది. ముందుగా ఈ ప్రాజెక్టును 2022 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ, మహారాష్ట్రలో భూసేకరణ కారణంగా దీని నిర్మాణం ఆలస్యమైంది. మరోవైపు, నిర్ణీత గడువులోగా గంటకు 250 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ రైలును ఐసీఎఫ్ అభివృద్ధి చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# సంతానం, సంతోషం కోసం స్కంద షష్ఠి రోజున ఇలా పూజ చేయండి.. శుభ ఫలితాలు మీ సొంతం



అమరావతి : హిందూ మతంలో జ్యేష్ఠ మాసంలోని శుక్ల పక్ష షష్ఠి రోజున శివపార్వతి దేవిల ముద్దుల తనయుడు స్కందుడిని (కార్తికేయ) నియమ నిష్టలతో పూజిస్తారు. కొన్ని ప్రాంతాలలో ఈ తిథిని స్కంద షష్ఠిగా కూడా జరుపుకుంటారు.ఈ షష్ఠిని సూర్య భగవానుని పూజించే రోజుగా కూడా పరిగణిస్తారు. ఈ రోజున సూర్యభగవానుని ఆరాధించడం ద్వారా ప్రజలు వ్యాధుల నుంచి విముక్తి లభించి, ఆరోగ్యం, ఆనందం, సంపదను పొందుతారు. సంతానం పొందాలనుకునే వారు ఈ రోజు షష్ఠి వ్రతాన్ని ఆచరిస్తారు.జ్యేష్ఠ మాసంలోని శుక్ల పక్ష షష్ఠి తిథి జూన్ 11వ తేదీ మంగళవారం సాయంత్రం 5:27 గంటలకు ప్రారంభమై జూన్ 12వ తేదీ బుధవారం సాయంత్రం 7:17 గంటలకు ముగుస్తుంది. ఉదయతిథి ప్రకారం స్కంద షష్ఠి పండుగను జూన్ 12న మాత్రమే జరుపుకోవాలి.

**స్కంద షష్ఠి రోజున ఇలా పూజించండి**

స్కంద షష్ఠి రోజున ఉదయాన్నే స్నానం చేసిన తర్వాత ఉదయించే సూర్యుడికి అర్ఘ్యం సమర్పించి.. సూర్యుడికి సంబంధించిన మంత్రాలను జపించండి.ముందుగా గణేశుడిని, నవగ్రహాలను పూజించండి.కార్తికేయుని విగ్రహాన్ని ప్రతిష్టించి షోడశోపచార పద్ధతిలో పూజించండి.స్కంద షష్ఠి రోజున కార్తికేయ స్వామికి వస్త్రాలు, ఆభరణాలు, సువాసనలు, పువ్వులు, ధూపం, దీపం, నైవేద్యం మొదలైన వాటిని సమర్పించండి.కార్తికేయ భగవానుని ప్రసన్నం చేసుకోవడానికి హారతి ఇచ్చి పూజను ముగించండి.దీని తరువాత సుబ్రమణ్యస్వామిని ప్రార్థించి కోరికను నెరవేర్చమని ప్రార్థించండి.పూజ సమయంలో "ఓం స్కంద శివాయ నమః" అనే మంత్రాన్ని జపించండి.కార్తికేయ భగవానుని హారతి పాడి ఆహారాన్ని నైవేద్యంగా సమర్పించండి. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేయండి.స్కంద షష్ఠి రోజున పేదలకు, ఆపన్నులకు అవసరమైన వస్తువులను దానం చేయండి.

**ఈ ప్రత్యేక విషయాలపై శ్రద్ధ వహించండి**

స్కంద షష్ఠి వ్రతం సూర్యోదయ సమయంలో ప్రారంభమై మరుసటి రోజు సూర్యభగవానుడికి అర్ఘ్యం సమర్పించిన తర్వాత ముగుస్తుంది.

షష్ఠి వ్రతం చేసే వారు ఈ రోజున పండ్లు తినండి. సూర్యాస్తమయం తర్వాత మాత్రమే ఆహారం తీసుకోండి.ఆరోగ్య సంబంధిత సమస్యలున్నవారు షష్ఠి వ్రతాన్ని ఆచరించడం వలన ఆరోగ్యంగా ఉంటారు.షష్ఠి వ్రతాన్ని ఆచరించే వ్యక్తి ఆ రోజున కొన్ని సుగంధ ద్రవ్యాలు, మాంసాహారం, మద్యపానం తీసుకోకూడదు.

**స్కంద షష్ఠి అంటే ఏమిటో తెలుసుకోండి**

స్కంద షష్ఠి అంటే కార్తికేయుడిని పూజించే తిథి. శివ పార్వతుల తనయుడు 'కార్తికేయ', 'సుబ్రమణ్యం', 'స్కంద', 'కుమార స్వామి', 'సుబ్రహ్మణ్య స్వామి ' వంటి వివిధ పేర్లతో పిలువబడుతున్నాడు. కార్తికేయుడు శివపార్వతిల తనయుడు. దేవ సైన్యానికి అధిపతి. షష్ఠి రోజున ఆయన్ని పూజించి, ఉపవాసం చేసే భక్తులపై కార్తికేయుడి అనుగ్రహం లభిస్తుందని.. కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం.

# ఔను.. ఎన్నికల ఫలితాలపై నా లెక్క తప్పింది : పీకే



అమరావతి : 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై తన అంచనాలు తప్పాయని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఒప్పుకున్నారు. ఆ విషయాన్ని ఒప్పుకోవడానికి తనకు ఎలాంటి సంకోచమూ లేదని ఆయన స్పష్టం చేశారు.తనలా చాలామంది ఎన్నికల వ్యూహకర్తలు కూడా ఫలితాలను అంచనా వేయడంలో పొరపడ్డారని పీకే చెప్పుకొచ్చారు. తాను ఇకపై ఎన్నికల ఫలితాల గణాంకాలపై అంచనాలను చెప్పడం మానేస్తానని ఆయన ప్రకటించారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పీకే ఈ వివరాలను వెల్లడించారు. ఈసారి ఎన్నికల ఫలితాలపై అంచనాలను చెప్పేటప్పుడు..చాలా అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా వదిలేశానని ప్రశాంత్ కిశోర్ ఒప్పుకున్నారు. అందువల్లే తాను చెప్పిన అంచనాలకు.. వాస్తవిక ఫలితాలకు పొందిక కుదరలేదన్నారు. "నేను చెప్పిన దాని కంటే ఎన్నికల ఫలితంలో దాదాపు 20 శాతం తేడా వచ్చింది.బీజేపీకి 300 లోక్‌సభ సీట్లు వస్తాయని చెప్పాను. కానీ వాళ్లకు 240 సీట్లే వచ్చాయి. మోదీ సర్కారుపై కొంత ప్రజాగ్రహం ఉందని నేను చెప్పాను. అయితే మోదీ పనితీరుపై పెద్దగా అసంతృప్తి లేదన్నాను.దానికి ప్రతిబింబం ఎన్నికల ఫలితంలో కనిపించింది" అని ప్రశాంత్ కిశోర్ తెలిపారు. "నేను ఒక ఎన్నికల వ్యూహకర్తను. వాస్తవానికైతే నేను సంఖ్యాపరంగా అంచనాలను చెప్పకూడదు. గత రెండేళ్లలో నేను రెండుసార్లు పొరపడ్డాను.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల టైంలో.. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలపై నా అంచనాలు తప్పాయి. గతంలో చాలా లోక్‌సభ ఎన్నికలప్పుడు నేను చెప్పిన అంకెల విషయం తప్పితే.. చెప్పిన మిగతా అంచనాలన్నీ సరైనవే అని తేలింది" అని పీకే వివరించారు.

# Vijayendra Will Resign as BJP Karnataka Chief After LS Polls: Ex-Deputy CM Eshwarappa


Former Deputy Chief Minister KS Eshwarappa claimed on Wednesday BJP Karnataka unit President BY Vijayendra would quit his post after the Lok Sabha election results are declared.Eshwarappa, who has announced that he would contest the election as an independent candidate, alleged that the BJP central leadership succumbed to former Chief Minister BS Yediyurappa's obduracy and made his son Vijayendra the BJP state chief.Reacting to it, Yediyurappa said he would not respond to such irresponsible statements' and that only people will reply to it. Eshwarappa, a former State BJP chief, had said he would contest against Yediyurappa's son and incumbent MP, B Y Raghavendra, in Shivamogga. He had alleged that Yediyurappa promised to get his son K E Kantesh ticket to contest in the neighbouring Haveri segment but betrayed him, a charge denied by the former Chief Minister. I am confident that once I win the election, Vijayendra will resign from the BJP state president post, Eshwarappa said.Eshwarappa claimed that there was a delay of six months in appointing Vijayendra as the BJP state chief. Why did the delay happen? The central leaders were not ready for it. Due to Yediyurappa's obduracy, he was made the state president." He wondered why Vijayapura BJP MLA Basanagouda Patil Yatnal was not made the BJP state president though he was also a Lingayat, a dominant community in Karnataka, just as Yediyurappa. Eshwarappa said C T Ravi quit as a minister to serve as BJP in-charge for Goa, Maharashtra and Tamil Nadu but he too was not considered for the post. Yediyurappa does not want anyone, be it Lingayat, Vokkaliga or anyone from backward caste, as the BJP state president.

# After poll win, will take up Maharashtra land deal: National Conference

Srinagar : A controversy is brewing over Maharashtra state's purchase of land in Budgam for Maharashtra Bhawan, with former CM Omar Abdullah stating that once the National Conference (NC) government comes to power after Assembly poll victory, it will relook at the deal.

'Serious about poll'

The NC does not take any election lightly and is preparing for Lok Sabha elections. Omar Abdullah, nc leaderThe BJP is targeting Omar for what it claims is stirring up controversy. BJP leader Altaf Thakure said, "I believe Omar Abdullah is still living in a fool's paradise and believes that Kashmir is perhaps Pakistan's part. He has perhaps forgotten that on August 5, 2019, Jamp;K's full integration was done with the Union of India forever."Speaking in a rally in South Kashmir's district of Kulgam, Omar said the government is constructing large buildings in Kashmir, creating rooms specifically for accommodating tourists. He expressed concern that these buildings would be used to host tourists who are currently staying in hotels, thereby threatening the livelihood of local hoteliers.The Maharashtra Bhawan, set to be the first state Bhawan in the Valley, will be situated in Budgam, near Srinagar airport, spanning 2.5 acres. The Maharashtra Cabinet recently approved the land purchase, with the Jamp;K government granting land transfer for Rs 8.16 crore. The Maharashtra Cabinet sanctioned the purchase of the land on Wednesday.On June 11, 2023, during his visit to Kashmir, Shinde requested Jamp;K Lieutenant Governor Manoj Sinha for land. "It will help showcase Maharashtra's art, culture and food in Kashmir," Shinde had said.BJP's Jamp;K spokesman Altaf Thakur described Omar's statement as direct provocation and a message to Maharastra government to ask all Kashmiris earning their livelihood there to flee.



# Will BJP-BJD tie up in Odisha after 15 years ahead of polls? A look at past numbers

Odisha: The poll bugle for Lok Sabha Elections 2024 has been sounded and all political parties have immersed themselves in their campaigns to garner support for their respective parties.The seven-phase general elections in the country will start on April 19. As polls are due to start within a couple of weeks, political parties, apart from their campaign are also busy making new alliance partners. As the contest is going to be between two major blocs -- NDA and I.N.D.I.A. -- both the groups are taking a keen interest in aligning with regional parties to expand their dominance further.Speculations have been around for a long time now that in Odisha, the ruling Biju Janata Party (BJD) under Chief Minister Naveen Patnaik may align with the Bharatiya Janata Party (BJP) for the upcoming Lok Sabha and Assembly elections that will take place simultaneously.Amid this, Patnaik's close aide and BJD member VK Pandian (ex-IAS officer) has made a statement saying that the BJP-BJD alliance goes beyond politics and marks the coming together of two great leaders for a larger cause.Pandian further said that BJD doesn't require the support of BJP to form the government in the state and neither does BJP needs BJD's support to form government at the Centre. So the cooperation between both parties goes beyond politics.Since speculations are still around that both the parties will enter tie up again for Lok Sabha and Assembly polls, Pandian's statement has further added to this buzz but the confusion exists.Odisha has a total of 21 Lok Sabha seats but neither BJP or BJD have so far announced their candidates for Lok Sabha and Assembly polls.The state will vote for Lok Sabha and Assembly elections simultaneously in the last four phases on May 13, May 20, May 25 and June 1. So if BJP and BJD enter into alliance, will it help the parties individually? Let's take a look.BJP and BJD alliance is not going to be a new thing as both the parties in the past have contested several elections together including Lok Sabha and Assembly polls.Naveen Patnaik, who was the former minister of mines and minerals, founded Biju Janata Dal in 1997 as a



breakaway faction of the Janata Dal.In 1998, Naveen Patnaik was named as Minister of Mines under the NDA-led Atal Bihari Vajpayee government.In 1999, BJD contested the Lok Sabha elections in alliance with BJP and won 10 seats in Odisha.Further in 2000 and 2004 Assembly elections, BJD managed to win the majority of seats in the state.In 2004, though the NDA lost the general elections, the BJP-BJD alliance in the state worked well.But in the 2009 Lok Sabha elections, both the parties parted ways as no conclusion was reached on seat-sharing as the BJP was being offered very few seats.And ever since then, the two parties have not entered into any sort of alliance for Lok Sabha or Assembly polls.So, it will be after a gap of 15 years, if BJP-BJD tie up again for the elections.

**Who will benefit from this alliance if it happens?**

Considering the latest remark by Patnaik's close aide Pandian, both parties are self-sufficient to pull the elections on their own, the BJD in the state, and BJP at the national level. So the tie-up if it happens is really going to be about a larger cause.For Naveen Patnaik to align with the BJP, it may attract more votes given the popularity of the Prime Minister and a national sentiment which seems to be in the favour of the BJP as of now.And for the BJP, the objective behind the alliance could be to consolidate its chances of getting more seats in order to achieve its target of crossing the 400 mark.So, in totality, the alliance if it takes shape may help both the BJP and BJD.Moreover, according to India TV-CNX opinion poll projections, telecast before the announcement of the Lok Sabha election dates, predicted that BJP-led NDA is likely to get 378 seats while the Congress may get restricted to 37.

# Gaurav Bhatia Roughed Up By Lawyers In Surajpur Court, SCBA Takes Note

New Delhi: Tensions erupted on Wednesday at the local court premises in Greater Noida, Uttar Pradesh, as Bharatiya Janata Party (BJP) spokesperson and senior advocate Gaurav Bhatia engaged in an altercation with lawyers from the local bar association.The incident unfolded when Bhatia arrived at the court in the Gautam Buddha Nagar district for his legal duties. Upon his arrival, he was informed by the president of the local bar association and other advocates about the ongoing strike, which had halted court-related work. This communication sparked a heated exchange between Bhatia and the local lawyers.Subsequently, the altercation intensified, leading to a confrontation between Bhatia and the advocates.Supreme Court Bar Association takes noteFollowing the incident, the Executive Committee of the Supreme Court Bar Association issued a statement condemning the actions of a lawyer present during the altercation. The statement highlighted that despite Bhatia's willingness to adjourn the matter in light of the strike, a lawyer misbehaved and forcibly removed Bhatia's band. The Supreme Court Bar Association strongly condemned such unprofessional and illegal conduct, urging the authorities to identify and take strict action



# Lok Sabha Polls 2024: 'Suicidal for us if..' Why BJP-BJD alliance talks failed in Odisha

Odisha's ruling Biju Janata Dal (BJD) and the Bharatiya Janata Party (BJP) alliance talks ended without any fruitful solution and now both parties have decided to contest the upcoming Lok Sabha elections 2024 solo.BJP state president Manmohan Samal denied that there were no alliance talks with BJD and his recent visit to Delhi was focused on preparations for the upcoming elections"There was no talk on alliance and we (BJP) will go to polls alone," Samal said as quoted by news agency PTI."We had gone to Delhi to hold discussions with the central leaders on our preparations for the upcoming

Lok Sabha and assembly electionsin the state. No talks on alliance or seat-sharing with any party were held during the meeting. The BJP will contest the twin polls on its own strength."

What went wrong?

According to sources close to PTI, the alliance talks hit hurdles primarily over seat-sharing ratios. While both parties had initially agreed on the idea of a pre-poll alliance, disagreements emerged over the distribution of seats. The BJD sought to contest over 100 seats in the 147-member Odisha Assembly, a proposition the BJP found unacceptable. Conversely, the BJP sought 14 out of the 21 Lok Sabha seats in Odisha, a demand rejected by the BJD.In the 2019 general elections, BJD secured 12 Assembly seats, while BJP won eight in Odisha."The BJD is demanding about 75% of the assembly seats which is not acceptable to us," a senior BJP leader said, adding such a situation would adversely affect the prospect of the saffron party in the state.Meanwhile, BJD leadership claimed"It would be suicidal for us if we contest in less than 10 LS seats."Both parties had an alliance for around 11 years between 1998 and 2009, contesting three Lok Sabha and two assembly elections together. The BJD-BJP pact was formed in 1998, orchestrated by senior leaders Bijay Mohapatra and the late Pramod Mahajan

# Chinese warning to India on the Central Sector is plain double-speak

NEW DELHI (ROYAL JOURNALISM): Sanctimonious statement of Chinese spokesperson on Indian Army proposing to reorganize its Central Command under a new Corps Headquarter to guard 565 kilometres of LAC with Tibet in the Central Sector reeks of Beijing's double standards as PLA has deployed no less than six combined armed brigades across Sikkim and Arunachal Pradesh in October 2022.The Chinese spokesperson on Friday hinted at increased border tensions if India deployed more troops in the Central sector and that the PLA was committed to de-escalating in the border areas. Both countries have had 21 rounds of military dialogue since the PLA transgressions in East Ladakh in May 2020 but even the first step of disengagement is not complete in Depsang Plains and Charding Nullah Junction in Demchok area.India is clear that it wants the PLA to disengage, relocate its forces back to barracks and then de-escalate the border areas situation. Presently the PLA has deployed some 50,000 troops apart from heavy combined armed brigades as reserve across the LAC in East Ladakh and is involved in military upgradation all along the 3488 km LAC up to Kibuthoo in Arunachal Pradesh.Despite media stories appearing on India strengthening its Central Sector with more troops, the plan is merely at the proposal stage. Fact is that the Indian Army is planning to reduce manpower by one lakh personnel to reduce the teeth to tail ratio. In the central sector, China is contesting the Barahoti plains and Palam Sumda area and deliberately sends PLA troops to mark their presence.While India Army is prepared to meet the PLA aggression all along the LAC, it has no intentions to unilaterally expand the dispute in the Central Sector.The proposal to set-up new Dehradun based 18 Corps is to reorganize the formations in what is now called Uttar Bharat area without accretion of forces for better response to any contingency in Central Sector, given its proximity to the Capital.India needs to be prepared for PLA aggression as China unilaterally



launched military aggression in East Ladakh against India in May 2020 under the cover of the coronavirus epidemic, which had its origins in Wuhan in China. The basic objective of the May 2020 aggression was to make unilateral cartographic changes on the LAC with the intention of imposing the already rejected 1959 line (proposed by PM Chou En-Lai) in East Ladakh.While Chinese Foreign spokesperson has apparently warned India on not increasing one battalion worth troops in Central Sector, Beijing has quietly deployed six CABs (each brigade has 5000 troops with accompanying armor and artillery elements) across the Arunachal Pradesh and Sikkim LAC in October 2022, before 20th National Party Congress of the Chinese Communist Party.Initially, the Indian assessment was that the troops had been moved in eastern sector to quell any internal disturbance in Tibet while Xi Jinping was 'elected' as President of China for the third time but this turned out to be false as the CABs are still stationed across key areas including Tawang in Arunachal Pradesh and Siliguri corridor in the Sikkim sector.The self-righteous statement of the Chinese spokesperson reflects the bullying attitude of the Middle kingdom towards what it presumes to be tributary states like Pakistan or Maldives. It also reeks of typical Chinese double-speak as the PLA is fully deployed all along the LAC on ground with rocket regiments, artillery guns and fighter aircrafts in the hinterland. The Chinese warning is just to pressurize India to accept the present status quo and move towards normalizing relations with Beijing. This situation is unacceptable to the Narendra Modi government.

# Asif Ali Zardari, once Pakistan called 'Mr 10%', to return as president today

NEW DELHI (ROYAL JOURNALISM): Asif Ali Zardari is set to become the 14th president of the country in the election to be held today. The new president would replace the incumbent Dr Arif Alvi, whose five-year term ended last year.However, he has continued since the new electoral college was not yet formed.Zardari, the widower of Pakistan's slain-first female premier Benazir Bhutto, was stained by a bevy of corruption and other allegations, including absurd kidnapping plots and taking kickbacks lavished on hoards of jewellery.The 68-year-old co-chairman of the Pakistan Peoples Party (PPP) is supported by the coalition government led by the Pakistan Muslim League-Nawaz (PML-N) which has the necessary numbers. This is part of a quid pro quo deal after the February 8 polls delivered a fractured mandate: PPP supported PML-N's candidate for prime minister's post and also got to form the government in the Punjab provincial assembly while Zardari got the support of PML-N and his party got to rule the Sindh province.Despite a reputation as "Mr. Ten Percent" -- the alleged cut he took for rubber-stamping contracts -- a sympathy vote propelled him to office when his wife was assassinated in a 2007 bomb and gun attack.Between 2008 and 2013, he ushered in constitutional reforms rolling back presidential powers, and the 68-year-old's second term will see him steer a largely ceremonial office.He has spent more than 11 years in jail, a



long time even by the standards of Pakistani politicians, with a wheeler-dealer's talent for bouncing back after scandals. Back in 2009, the New York Times said he had a knack for "artful dodging" -- "manoeuvring himself out of the tight spots he gets himself into".Newly sworn-in lawmakers were set to vote him in under the terms of a coalition deal brokered after February 8 elections marred by rigging claims.Under that deal, Zardari's Pakistan Peoples Party (PPP) will take the presidency, while its historic rivals the Pakistan Muslim League-Nawaz (PML-N) party secured the prime minister's position for Shehbaz Sharif, who was officially sworn in on Monday.

**'Polo playboy'**

Zardari was born in 1955 into a land-owning family from the southern province of Sindh."As a child, I was spoilt by my parents as an only son," he said in a 2000 interview with the Guardian newspaper. "They indulged my every whim." He expressed only limited political ambitions as a young man -- losing a 1983 local government election.It was his 1987 arranged marriage with PPP leader Benazir Bhutto that earned him a spot in the political limelight.Their union -- brokered by Bhutto's mother -- was considered an unlikely pairing for a leader-in-waiting from one of Pakistan's major political dynasties.Bhutto was an Oxford and Harvard graduate driven by the desire to oust then-president Mohammad Zia-ul-Haq, who forced her father from the prime minister's office and had him executed.Zardari was a university dropout with a reputation for brawling, partying and romancing women at a private disco in his family home. On the eve of their wedding, Bhutto's team issued a formal statement denying he was "a playboy who plays polo by day and frequents discos at night".Their nuptial celebrations were dubbed the "people's wedding" -- doubling as a political rally in the megacity of Karachi, where a crowd of 100,000 fervently chanted PPP slogans.Initially, Zardari pledged to keep out of politics.On the make Bhutto served as prime minister from 1988 to 1990 -- the first woman to head a democratic government in a Muslim country -- and again from 1993 to 1996. PPP insiders regarded Zardari as a liability, considering him likely to embarrass her leadership.Their fears were perhaps well-founded. In 1990, he was embroiled in accusations of an absurd plot to extort a businessman by tying a bomb to his leg. He was jailed for three years on extortion and kidnapping charges but was elected to the national assembly from behind bars.In Bhutto's second term, he served as investment minister. A bombshell New York Times investigation detailed how he tried to engineer vast kickbacks on military contracts over this period while lavishing huge sums on jewellery.After Bhutto's government fell in 1996, Zardari was back behind bars within half an hour.Accidental president In December 2007, Bhutto was assassinated while on the campaign trail for a third term in office. Her killing shook the nation to its core, a wave of sympathy carrying the PPP to victory in 2008. The party nominated Zardari as president.In 2010, he was widely criticised for continuing a European holiday when the nation was devastated by floods that killed almost 1,800 and affected 21 million.He was also head of state when US commandos trespassed onto Pakistani soil for the 2011 assassination of Osama Bin Laden, an episode that humiliated many compatriots.He did, however, usher in constitutional reforms rolling back the sweeping powers of the presidency and bolstering parliamentary democracy that had been undermined by three decades of military rule since 1947. In 2013, Zardari became the first Pakistani president to complete his full term.He was jailed once again over money laundering charges in 2019 but was released months later. Zardari and Benazir had three children, including Bilawal Bhutto Zardari, the current chairman of the PPP.





# బాంద్రాలో బంగ్లా కొనేసిన త్రిప్తి.. అన్ని కోట్లు విసిరికొట్టింది!



సందీప్ వంగా 'యానిమల్' చాలామంది ఫేట్ మార్చేసింది. రణబీర్ కపూర్ ని పాన్ ఇండియన్ స్టార్ గా నిలబెట్టిన ఈ చిత్రం అంతగా ఫేమ్ లేని బాబి డియోల్ రేంజును అమాంతం స్కైలోకి చేర్చింది. అతడు వరుస చిత్రాలతో బిజీ బిజీ అయ్యాడు. అలాగే యానిమల్ లో నటించింది కొద్దిసేపే అయినా కానీ, త్రిప్తి దిమ్రీ ఫేట్ ఇప్పుడు అమాంతం మారిపోయింది. త్రిప్తి నేషనల్ క్రష్‌గా ఎదిగింది. ఇటీవల వరుసగా పాన్ ఇండియా చిత్రాల్లో అవకాశాలు అందుకుంటోంది.త్రిప్తీ వరుసగా సీక్వెల్ సినిమాల్లో కథానాయికలను రీప్లేస్ చేస్తోంది. 'ఆషిఖి 3' సహా పలు చిత్రాల్లో త్రిప్తి అవకాశాలు అందుకుంది. ప్రఖ్యాత భూల్ భూలైయా ఫ్రాంఛైజీలో పార్ట్ 3 లో నటిస్తూ బిజీగా ఉంది. కరణ్ జోహార్ ధఢక్ 2లోను అవకాశం ఇచ్చారు. అలాగే 'బాడ్ న్యూజ్' (గుడ్ న్యూజ్ ఫ్రాంఛైజీ చిత్రం) చిత్రీకరణను పూర్తి చేసింది. తదుపరి సలార్ 2లోను నటించే ఛాన్సుంది. అయితే వరుసగా అడ్వాన్సులు అందుకుంటున్న త్రిప్తి దిమ్రీ తన సంపాదనను ఏ రంగంలో పెట్టబడులు పెడుతోంది? అంటే తను ఇతరులకు ఏమాత్రం భిన్నం కాదని టాక్ వినిపిస్తోంది.త్రిప్తి డిమ్రీ ఇటీవల ముంబై బాంద్రాలో ఒక ఖరీదైన బంగ్లాను సొంతం చేసుకుందని తెలిసింది. బాంద్రా వెస్ట్ ఏరియాలోని కార్టర్ రోడ్‌లో గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తుల బంగ్లా కోసం రూ. 14 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఒక్క స్టాంప్ డ్యూటీకే రూ.70 లక్షలు ఖర్చయింది. ఆస్తి 2226 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. జూన్ 3న రిజిస్ట్రేషన్ జరిగింది. సెడ్రిక్ పీటర్ ఫెర్నాండెజ్ – మార్గరెట్ అన్నీ మేరీ ఫెర్నాండెజ్ నుండి ఆస్తిని కొనుగోలు చేసిందని కథనాలొస్తున్నాయి. యానిమల్ విడుదలై ఇంకా ఏడాది అయినా కాలేదు. అంతకుముందు ఆమె ఎవరో ఎవరికీ తెలీదు. అప్పుడే ఎన్ని అడ్వాన్సులు అందుకుందో కానీ, ఇంతలోనే 14 కోట్ల పెట్టుబడితో బంగ్లా కొనేయడం అంటే ఆషామాషీనా? అంటూ ఫ్యాన్స్ గుసగుసలాడుకుంటున్నారు.

# హీరో విలన్ ఒక్కడేనా?




మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా కరణ్ కుమార్ దర్శకత్వంలో 'మట్కా' అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. వరుణ్ కెరీర్ లో తొలి పాన్ ఇండియా చిత్రం భారీ బడ్జెట్ తో రూపొందుతుంది. 1958-82 మధ్య సాగే స్టోరీ ఇది. యావత్ దేశాన్ని కదలించిన ఓ యధార్ధ సంఘటన ఆ ధారంగా రూపొందిస్తున్నారు. వైజాగ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న చిత్రం ఎక్కువ భాగం షూటింగ్ అంతా సెట్స్ లోనే తెరకెక్కిస్తున్నారు. సెట్స్ నిర్మాణం కోసమే కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు.కథ ప్రారంభం నుంచి ముగింపు వరకూ ఆ సెట్ లోనే చిత్రీకరణ ఉంటుంది. ఔట్ డోర్ సన్నివేశాలంటూ చాలా రేర్ గానే ఉంటాయని తెలుస్తోంది. ఇక సినిమాలో వరుణ్ తేజ్ ఏకంగా 4 విభిన్నమైన గెటప్స్ లో కనిపించనున్నాడు. ఆ పాత్రల ఆహార్యం డిఫరెంట్ గా ఉంటుందని తెలుస్తోంది.అప్పటి మనుషులు ఎలా ఉండేవారు? ఎంత మాసివ్ గా ఉండేవారు? అన్నది సినిమాలో హైలైట్ చేస్తున్నారు. తాజాగా సినిమా గురించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందుతోంది.ఇప్పటికే చిత్రీకరణ 70 శాతం పూర్తయినట్లు చిత్ర వర్గాల నుంచి తెలుస్తుంది. కొత్త షెడ్యూల్ ఈనెల 19నుంచి ప్రారం భమవుతుంది. దీనికి సంబంధించి రామోజీ ఫిలి సిటీలో ప్రత్యేకంగా మరోసెట్ నిర్మిస్తున్నారు. ఈ షెడ్యూల్ లో వరుణ్ తేజ్ పై భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారుట. అలాగే యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కోసం కొంత మంది ఓల్డ్ స్టంట్ మాస్టర్లని రంగంలోకి దించుతున్నారుట.యాక్షన్ సీన్స్ కోసం అప్పటి తరం లో ఎలాంటి టెక్నిక్ లు వాడేవారు? పత్యర్ధుల్ని మట్టి కరిపించడం కోసం ఎలా పోరాడేవారు వంటి వాటిని వరుణ్ పాత్ర రూపంలో హైలైట్ చేయబోతున్నారుట. అలాంటివాటన్నింటిని రిఫరెన్స్ లుగా తీసుకుని ఫైట్స్ కంపోజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరుణ్ తేజ్ నాలుగు గెటప్స్ లో ఒక గెటప్ పూర్తిగా నెగిటివ్ కోణంలో సాగుతుందని సమాచారం. కరణ్ కుమార్ తొలి సినిమా 'పలాస'లో కూడా మాస్ ఫైట్లు కొన్ని ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మట్కా లోయాక్షన్ సన్నివేశాల్లోనూ చాలా ప్రత్యేకత ఉండేలా ఉంది.

# ఔరంగజేబ్ గా రానా.. భారీ ప్లానే!




టాలీవుడ్ యంగ్ హీరో రానాకు మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. దివంగత నిర్మాత రామానాయుడు దగ్గుబాటి మనవడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రానా.. తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. లీడర్ మూవీతో హీరోగా మారి.. ఆ తర్వాత పలు వైవిధ్యమైన సినిమాలతో సినీ ప్రియులను మెప్పించారు. నేను నా రాక్షసి, కృష్ణం వందే జగద్గురుం, రుద్రమదేవి, బాహుబలి తదితర చిత్రాలతో సందడి చేశారు.అయితే టాలీవుడ్ హల్క్ రానా.. ఫుల్ లెంగ్త్ హీరోగా కనిపించి చాలా నెలలు అవుతోంది. పలు హీరోల చిత్రాల్లో గెస్ట్ రోల్స్ లోనే కనిపిస్తున్నారు. గత ఏడాది రానా నాయుడు వెబ్ సిరీస్ లో నటించారు. బాబాయ్ విక్టరీ వెంకటేష్ తో కలిసి అదరగొట్టేశారు. ఇప్పుడు ఆ సిరీస్ సీక్వెల్ లో యాక్ట్ చేస్తూ బిజీగా ఉన్నారు. దీంతోపాటు నిన్ననే విడుదలైన నవదీప్ లవ్ మౌళి సినిమాలో అఘోరగా కనిపించారు రానా దగ్గుబాటి.లవ్ మౌళి సినిమాలో రానా అఘోర రోల్ లో అదరగొట్టేశారని మూవీ చూసిన నెటిజన్లు తెలిపారు. ఆయన క్యారెక్టర్ భయపెడుతుందని కూడా చెప్పారు. నవదీప్, రానా మంచి ఫ్రెండ్స్.. అందుకే ఆయన గెస్ట్ రోల్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు నెట్టింట రానా అప్ కమింగ్ మూవీ కోసం చర్చ సాగుతోంది. బాలీవుడ్ డైరెక్టర్ అమిత్ రాయ్ తెరకెక్కించనున్న పీరియాడిక్ చిత్రంలో రానా నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.వాకావో ఫిల్మ్స్ తో కలిసి టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ సినిమాను నిర్మించనున్నట్లు సమాచారం. 2024 చివర్లలో ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. స్టార్ హీరో షాహిద్ కపూర్ ఛత్రపతి శివాజీ పాత్రలో నటించనున్న ఈ మూవీలో రానా ఔరంగజేబ్ గా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. ఇప్పటికే మేకర్స్ రానాను సంప్రదించగా.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా గుసగసలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం ఈ ప్రాజెక్టు స్క్రిప్ట్ పూర్తి చేసుకుని ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే రానా నాయుడు సీక్వెల్ షూటింగ్ పూర్తయిన తర్వాత రానా.. డైరెక్టర్ తేజతో కలిసి వర్క్ చేయనున్నట్లు సమాచారం. అందుకు ఇప్పటికే అంతా సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. మరి రానా.. ఔరంగజేబ్ గా కనిపించనున్న సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో? బాక్సాఫీస్ వద్ద ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.

# సమంత ఇంకా కోలుకోలేదా? అవన్నీ అందులో భాగమేనా?




స్టార్ హీరోయిన్ సమంత.. కొన్ని నెలల క్రితం మయోసైటిస్ వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. యశోద సినిమాలో నటిస్తున్న టైమ్ లో ఆమెకు వ్యాధి ఉన్నట్లు తెలియగా.. కొద్ది రోజులు బ్రేక్ తీసుకుని షూటింగ్ కంప్లీట్ చేసింది. ఆ తర్వాత తాను అప్పటికే కమిట్ అయ్యి ఉన్న విజయ్ దేవరకొండ ఖుషి, సిటాడెల్ వెబ్ సిరీస్ ను పూర్తి చేసింది. ఆ సమయంలో అనేక ఇబ్బందులు కూడా ఎదుర్కొన్నట్లు ఇటీవల తెలిపింది.అయితే హెల్త్ బాగా లేకపోవడం వల్ల అనేక ప్రాజెక్టుల నుంచి సమంత తప్పుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత విదేశాలకు వెళ్లి ట్రీట్మెంట్ తీసుకుంది. సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఆ సమయంలో సోషల్ మీడియాలో తన హెల్త్ అప్డేట్స్ ఇస్తుండేది. ఇటీవల ఇండియాకు తిరిగొచ్చింది. త్వరలోనే సిటాడెల్ సిరీస్ తో అలరించనుంది. తన సొంత నిర్మాణ సంస్థపై మా ఇంటి బంగారం మూవీని కూడా అనౌన్స్ చేసింది.దీంతో సమంత హెల్త్ పరంగా సెట్ అయిందని అంతా అనుకున్నారు. వరుస సినిమాలతో మళ్లీ అలరించనుందని ఆశిస్తున్నారు. ఇదే సమయంలో ఇప్పుడు నెట్టింట సమంత ఆరోగ్యానికి సంబంధించి జోరుగా చర్చ సాగుతోంది. సామ్ హెల్త్ ఇంకా సెట్ అయినట్లు లేదని కొందరు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇంకా పలు సమంత ట్రీట్మెంట్లు తీసుకుంటుందని చెబుతున్నారు.అందుకు సమంత లేటెస్ట్ పోస్ట్ ఎగ్జాంపుల్ గా చూపిస్తున్నారు. సమంత.. లేటెస్ట్ గా రెడ్ లైట్ థెరపీ డేట్ అంటూ ఇన్ స్టాగ్రామ్ లో స్టోరీ పోస్ట్ చేసింది. అందులో రూమ్ అంతా రెడ్ లైట్ తో ఉండగా.. సామ్ రిలాక్స్ మోడ్ లో ఉన్నట్లు కనిపించింది. సామ్ ముందు తన పెట్ కూడా ఉంది. దీంతో ఈ రెడ్ లైట్ థెరపీ కూడా మయోసైటిస్ సంబంధించిన ఓ ట్రీట్మెంట్ గా తెలుస్తోంది.ఇంతకుముందు.. ఐస్ టబ్ బాత్, క్రియో థెరపీ, న్యూరో నెర్డ్, ఇన్-ఫ్రారెడ్ సానా, ఎల్ ఈడీ లైట్ థెరపీ వంటి వివిధ చికిత్స తీసుకుంటున్నట్లు పలు విధాలుగా సమంత తెలిపింది. రోజూ ధ్యానం కూడా చేస్తున్నట్లు ఇటీవల చెప్పింది. దీంతో సామ్.. ఇంకా సైడ్ ఎఫెక్ట్స్ తో బాధపడుతుందని అంతా చెబుతున్నారు. ఎక్కువగా మందులు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాకపోవడం వల్ల, వివిధ చికిత్సలు తీసుకుంటుందని అంటున్నారు. ఇంకొన్ని రోజులు పాటు కొనసాగిస్తుందని చెబుతున్నారు. మరి ఇందులో నిజమెంతనేది తెలియదు.

# అన్నీ ప్రతికూలంగా ఉన్నా ఇంటికి ఫోన్ చేయలేదు: తాప్సీ



తాప్సీ పన్నూని తలవగానే రెండు విషయాలు గుర్తుకొచ్చాయి. తెరపై తాను పోషించే బలమైన పాత్రలు ఒక కోణం అనుకుంటే.. ప్రత్యర్థుల విషయంలో రెబల్‌లా ప్రవర్తించే స్వభావం మరో కోణం. దీనర్థం తాప్సీ దృఢమైన వ్యక్తి అని చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఏది ఏమైనా కానీ మరొక ఆసక్తికరమైన గుణం తాప్సీ తన వృత్తిలో కనబరిచే శ్రద్ధ. చాలా వాస్తవికంగా, చాలా నిజాయితీగా మాట్లాడుతుంది తాప్సీ.ఇప్పుడు కాస్మోపాలిటన్ కవర్ పేజీపై దర్శనమిచ్చిన తాప్సీ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో తన కాలేజ్ డేస్ (15-20 వయసులో) ని తలచుకుంది. తనను కాలేజీలో అబ్బాయిలు ఎక్కువగా ఇష్టపడేవారని తెలిపింది. అయితే అప్పట్లో ఫ్యాషన్ సెన్స్ పరంగా ఏది స్టైలిష్, ఏది కాదో కూడా నేను పట్టించుకోలేదని తెలిపింది. నేను బ్యాగీ ప్యాంట్లు, వదులుగా ఉన్న షర్టులను భయంకరంగా ధరించాను. నాకు మాత్రం ఈ లుక్ కూల్ గా ఉందిఅనిపించింది. కాబట్టి కూల్ నెస్ గురించి నా ఆలోచన నా వయస్సులోని ఇతర అమ్మాయిలలో కనిపించదు.. అని తెలిపింది.తర్వాత 20-30 దశాబ్దం వచ్చింది. ఈ వయసులో నేను ఎవరు, నాకు ఏది ఇష్టం, ఏది ఇష్టం లేదు? వంటివి ఆలోచించేదానిని. పాఠశాల నుండి కళాశాలకు వెళుతున్న రోజులు గమ్మత్తయినవి. మనం జీవితాన్ని తగినంతగా చూడలేదు లేదా ఏం చేయాలనుకుంటున్నామనే దాని గురించి నిర్ణయం తీసుకోవడానికి తగినంత ప్రయాణం చేయలేదు.. కానీ మనం ఇంకా మన మార్గాన్ని ఎంచుకోవాలి. ఇది మన వ్యవస్థలో సమస్యగా ఉందని నేను భావిస్తున్నాను.. అని తాప్సీ తెలిపింది.ఆ సమయంలో సాధారణంగా జీవితం గురించి నాకు పెద్దగా తెలియదు. నేను ఒక దిశను కనుగొనడానికి ప్రయత్నిస్తున్న కాలమది.. అలాగే ఆ వయసులో అందరూ మనల్ని చాలా భయపెడతారు. సరిగ్గా ఏదీ జరగకపోతే చాలా సంవత్సరాల విలువైన సమయాన్ని కోల్పోతామని భయపెడుతుంటారు. నేను నా 20 ఏళ్ళ వయసులో దక్షిణాది సినీపరిశ్రమలో పని చేస్తున్నాను.. పరిస్థితులు నిజంగా నాకు అనుకూలంగా లేనందున చాలా ఆలోచిస్తున్నాను.. కానీ నటిగా కెరీర్ వర్కవుట్ కాలేదని మా ఇంటికి ఫోన్ చేసి మాట్లాడాలా? నా హృదయం- మనస్సు ఏకం కానందున నేను పరిశ్రమలో చేస్తున్న ఈ పనులను ఆనందించలేకపోయాను...కానీ నేను చాలా భయపడ్డాను.. ఎందుకంటే నేను ఈ వృత్తిని ఎంచుకునే నిర్ణయం తీసుకున్నాను. ఇప్పుడు నేను వెనక్కి వెళితే నా సమాజంలో ఇబ్బంది పడతానా? నేను నిజంగా కోరుకున్న పరిశ్రమలోకి వచ్చానని భావించేప్పటికి నాకు 30 ఏళ్లు. ఇప్పుడు నేను జీవితాన్ని.. నన్ను నేను బాగా అర్థం చేసుకున్నాను...ఇప్పుడు నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలను. ఇతర వ్యక్తుల ప్రభావం మనపై ఉండకూడదని గ్రహించాను. ఈ స్వీయ-సాక్షాత్కారం నా 30 ఏళ్లలో నాకు రావడం ప్రారంభమైంది.. అని తాప్సీ తెలిపింది.

# మీనాక్షి ముందు శ్రీలీల జుజూబీ!



మీనాక్షి చౌదరి కెరీర్ జెట్ స్పీడ్ తో పరుగులెడుతోంది.'గుంటూరు కారం' తర్వాత అమ్మడు ఒక్కసారిగా ఊపందుకుంది. మీనాక్షి లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. రెండుకాదు..మూడు కాదు. ఏకంగా ఆరు సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. వరుణ్ తేజ్ తో 'మట్కా', దుల్కార్ సల్మాన్ తో 'లక్కీ భాస్కర్', తలపతి విజయ్ తో ' ది గ్రేటెస్ట్ ఆఫ్ టైమ్', మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' లాంటి పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తోంది. మరో రెండు సినిమాలకు సైన్ చేయడానికి సిద్దంగా ఉంది.ఇవి గాక అమ్మడికి ఇతర భాషల నుంచి ఛాన్సులు క్యూ కడుతున్నట్లు నెట్టింట జోరుగా ప్రచారం సాగుతుంది. ఇదంతా గుంటూరు కారం సక్సెస్ తోవచ్చిన అవకాశాలు అనుకుంటే తప్పే అవుతుంది. ఎందుకంటే అమ్మడు అందులో పోషించింది చిన్న పాత్రే. మహేష్ కి పెయిర్ కానే కాదు. కానీ ఆ సినిమా తర్వాతే ఇన్ని వేగం పెంచింది అన్నది వాస్తవం. వాస్తవానికి ఈ రేంజ్ లో సినిమాలు చేయాల్సింది శ్రీలీల. అందులో మహేష్ కి జోడీగా నటించింది ఆ బ్యూటీనే.కుర్చీ పాటతో శ్రీలీల రేంజ్ అంతకంకు పెరిగింది. అంతకు ముందే మాస్ ఆడియన్స్ లోకి బలంగా వెళ్లింది. ఆ ఊపు చూసి టాలీవుడ్ లో శ్రీలీలకి తిరుగుండదనుకున్నారంతా. ఛాన్సులన్నీ అమ్మడివే అనుకున్నారంతా. మహేష్ రేంజ్ హీరోల నుంచి టైర్ -2 హీరోల వరకూ అంతా ఆమెకే ఛాన్సులిస్తారని భావించారు. కానీ బయట మార్కెట్ లో సన్నివేశం మరోలా కనిపిస్తుంది. గుంటూరు కారం తర్వాత శ్రీలీల ఒక్క సినిమాకి కూడా సైన్ చేయలేదు.పవన్ కళ్యాణ్ తో కమిట్ అయిన'ఉస్తాద్ భగత్ సింగ్' చేతిలో ఉన్న అది డిలే అవుతుంది. అది ఎప్పుడు పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది అన్నది కూడా చెప్పలేని పరిస్థితి. దీంతో అమ్మడు కోలీవుడ్ వైపు చూస్తోంది. ఇప్పటికే అక్కడ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఓ కాలేజీ ఈవెంట్ లో ఈ విషయం రివీల్ చేసింది. మొత్తానికి శ్రీలీల పరిస్థితి ఎలా ఉందంటే? పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లేనని నెటి జనులు కామెంట్లు పెడుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com